షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 333 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ గురువారం 23 జనవరి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-



## మహారాష్ట్రలో ఘోర రైలు ప్రమాదం

- ప్రయాణికుల మీదకు దూసుకెళ్లిన రైలు...
- 8 మంది దుర్మరణం!
- పుష్పక్ ఎక్స్ ప్రెస్ ట్రైన్‌లో మంటలు చెలరేగాయన్న వదంతులతో భయాందోళనలకు గురై చైన్ లాగి కిందికి దిగిన ప్రయాణికులు
- పట్టాలు దాటుతున్న ఆ ప్రయాణికులను మరో ట్రాక్ వేగంగా దూసుకొచ్చిన కర్ణాటక ఎక్స్ ప్రెస్

## హైదరాబాద్‌లో హెచ్‌సీఎల్

# కొత్త టెక్ సెంటర్

- హైటెక్ సిటీలోని కొత్త క్యాంపస్‌ను ప్రారంభించాలని రేవంత్ రెడ్డిని కోరిన హెచ్‌సీఎల్ టెక్ సీఈవో
- దావోస్‌లో రేవంత్ రెడ్డితో హెచ్‌సీఎల్ టెక్ గ్లోబల్ సీఈవో భేటీ
- హైటెక్ సిటీలో కొత్త క్యాంపస్‌ను నిర్మిస్తోన్న హెచ్‌సీఎల్ టెక్
- ఫిబ్రవరిలో దీనిని ప్రారంభించాలని సీఎంను కోరిన గ్లోబల్ సీఈవో
- తెలంగాణలో 'కంట్రోల్ ఎస్' భారీ పెట్టుబడి



సింగపూర్

దావోస్‌లో వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో తెలంగాణ ప్రభుత్వం మరో కీలక ఒప్పందం చేసుకుంది. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబుతో హెచ్‌సీఎల్ టెక్ గ్లోబల్ సీఈవో, ఎండీ సి.విజయకుమార్ చర్చలు జరిపారు. ఈ క్రమంలో వారి మధ్య ఎంవోయూ కుదిరింది. దీంతో వచ్చే నెలలో హెచ్‌సీఎల్ హైదరాబాద్‌లో కొత్త టెక్ సెంటర్ ఏర్పాటు చేయనుంది. దావోస్‌లో వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో తెలంగాణ ప్రభుత్వం మరో కీలక ఒప్పందం చేసుకుంది. ప్రముఖ గ్లోబల్ టెక్నాలజీ కంపెనీ హెచ్‌సీఎల్ హైదరాబాద్‌లో టెక్ సెంటర్ ఏర్పాటు చేయనుంది. తెలంగాణ పెవిలియన్‌లో సీఎం రేవంత్ రెడ్డితో హెచ్‌సీఎల్ టెక్ గ్లోబల్ సీఈవో చర్చలు జరిపారు. హెచ్‌సీఎల్ కొత్త సెంటర్‌లో లైఫ్ సైన్సెస్, ఫైనాన్స్ సర్వీసెస్ సేవలకు ప్రాధాన్యమిస్తుంది. అత్యాధునిక క్లౌడ్, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సొల్యూషన్‌లను అందిస్తుంది. హైటెక్ సిటీలో 3.20 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణయంలో హెచ్‌సీఎల్ కొత్త క్యాంపస్ ఏర్పాటవుతుంది. ఇక తెలంగాణలో హెచ్‌సీఎల్ సేవల విస్తరణను సీఎం రేవంత్ రెడ్డి స్వాగతించారు. ప్రపంచంలో ఐటీ హబ్‌గా హైదరాబాద్ తన స్థానాన్ని మరోసారి పదిలం చేసుకుందని అభిప్రాయపడ్డారు. వచ్చే నెలలో కొత్త సెంటర్‌ను ప్రారంభించాలని ఆహ్వానించారు. - మిగతా3లో



## గ్రామసభలను చూస్తే.. ప్రజా పాలన తీరు ఏమిటో తెలిసిపోతోంది

- ప్రజలే స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గ్రామ సభల్లో ప్రభుత్వాన్ని గ్యారంటీలపై నిలదీస్తున్నారు
- గ్రామ సభలకు వేసిన టెంట్లను కూడా ప్రజలు కోపంతో పీకేస్తున్నారు.
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్

గత సంవత్సర కాలంగా కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరును దగ్గర నుంచి గమనిస్తున్నట్లు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. నిన్న, ఇవాళ్టి గ్రామసభలను చూస్తే కాంగ్రెస్ ప్రజాపాలన తీరు ఏమిటో తెలిసిపోతోందని పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో సత్తుపల్లి మున్సిపాలిటీ బీఆర్ఎస్ నేతలతో కేటీఆర్ సమావేశమై పలు అంశాలపై చర్చించారు. ప్రజలే స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గ్రామ సభల్లో ప్రభుత్వాన్ని గ్యారంటీలపై నిలదీస్తున్నారని కేటీఆర్ తెలిపారు. గ్రామ సభలకు వేసిన టెంట్లను కూడా ప్రజలు కోపంతో - మిగతా3లో

## మల్లాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో రసాభాస గందరగోళంగా ప్రజా పాలన గ్రామ సభలు

- సంక్షేమ పథకాలు అర్హులకు అందడం లేదని అధికారులను నిలదీసిన గ్రామస్థులు
- జాబితాలో పేరు రాని వారు మళ్ళీ దరఖాస్తు చేసుకోవాలని అధికారుల సూచన





షణ్ముఖ వెలుగు మల్లాపూర్ మండల ప్రతినిధి జనవరి 22 ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన గ్రామ సభలు గందరగోళంగా మారాయి. మండలంలోని నడికుడ, వెంకట్రావు పేట, రేగుంట, సిర్పూర్, రాఘవ పేట్, వాల్గొండ గ్రామాల్లో అధికారులు బుధవారం రోజున ప్రజా పాలన గ్రామ సభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు గతంలో ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల జాబితాలో అర్హత పొందిన లబ్ధిదారుల పేర్లను గ్రామసభల్లో చదివి వినిపించడంతో ఒక్కసారిగా గ్రామ సభ రసాభాసగా మారింది. అన్ని అర్హతలు ఉన్న కూడా తమ పేరు రాలేదని అనర్హుల పేర్లు వచ్చాయని కేవలం ధనబలం ఉన్నవారికే ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని, అన్ని అర్హతలు ఉన్న తమ పేర్లు ఎందుకు జాబితాలో రాలే వో చెప్పాలని అధికారులను ప్రశ్నించడంతో గందరగోళ పరిస్థితి నెలకొంది. దీంతో అధికారులు ప్రస్తుతం వచ్చిన జాబితాలో కొత్త రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఆత్మీయ భరోసా లో అర్హులైన వారి పేరు లేకుంటే మళ్ళీ దరఖాస్తు చేసుకోవాలని గ్రామస్థులను కోరగా ఎన్నిసార్లు దరఖాస్తులు ఇవ్వాలంటూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో అధికారులకు గ్రామస్థులకు కొంత వాగ్వాదం చోటు చేసుకుంది. చివరికి అధికారులు ఇది నిరంతర ప్రక్రియ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని చెప్పి అక్కడి నుండి వెళ్ళిపోయారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.




## నల్గొండ బీఆర్ఎస్ రైతు మహాధర్నాకు

# హైకోర్టు అనుమతి

- ఈ నెల 28న నల్గొండ క్లాక్ టవర్ సెంటర్‌లో మహాధర్నా నిర్వహించాలని బీఆర్ఎస్ నిర్ణయం
- పోలీసులు అనుమతి నిరాకరించడంతో హైకోర్టుకు బీఆర్ఎస్
- ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ధర్నాకు అనుమతి

3

## రైతు బంధులో

# రాబందులు




హైదరాబాద్

రియల్ ఎస్టేట్ వెంచర్లు, కోళ్ల ఫారాలు, ఇటుక బట్టీలు, రాళ్ల గుట్టలు, మట్టిదిబ్బలు, మట్టి క్వారీలు, వడ్ల మిల్లులు, కోల్డ్ స్టోరేజీలు, బీడు భూములు.. కావేవి రైతుబంధుకు అనర్హం అని కొందరు ఘనాపాటీలు నిరూపించారు. చక్కగా ఏళ్లకు ఏళ్లు ప్రభుత్వం ఇచ్చే పెట్టుబడి సాయం పొందారు. 'రైతులు పెట్టుబడి కోసం అప్పులు చేసి, వాటిని తీర్చలేక ఆగం కావొద్దు.. సాఫీగా సాగు చేసుకోవాలి..' అన్న సంకల్పంతో గత ప్రభుత్వం రైతుబంధు పథకాన్ని అమలు చేసింది. తద్వారా రైతుల ఖాతాల్లో పెట్టుబడి సాయం జమ చేసింది. కానీ.. రాజకీయ నేతల 'అండ దండలు', అధికారుల 'సహాయ సహకారాల'తో కొందరు సాగులో లేని భూములకు పట్టాలు చేయించుకున్నారు. వారి ఖాతాల్లో సుమారు రూ.10 కోట్లకు పైగా జమ - మిగతా3లో

## ఆ ఎమ్మెల్యేపై బహిష్కరణ వేటు వేసిన జేడీయూ!



- మణిపూర్‌లో కీలక పరిణామం...
- బీజేపీ ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకున్న నితీశ్ కుమార్ పార్టీ
- బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకున్న జేడీయూ
- తమ ఏకైక ఎమ్మెల్యే ప్రతిపక్షంలో ఉంటాడన్న రాష్ట్ర జేడీయూ అధ్యక్షుడు
- పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిపై వేటు
- అలాంటిదేమీ లేదంటూ జేడీయూ అధినాయకత్వం వివరణ
- మరోసారి చర్చనీయాంశంగా మారిన నితీశ్ కుమార్ వైఖరి



## ఆప్ మధ్యతరగతి

# మేనిఫెస్టో

- మధ్య తరగతి ప్రజల కోసం 'ఆప్' ఏడు సూత్రాల 'మేనిఫెస్టో'
- ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్ అర్వింద్ కేజ్రీవాల్
- 60 ఏళ్లు పైబడిన సీనియర్ సిటిజన్లకు ఉచిత వైద్య చికిత్స
- ప్రస్తుతం ఉన్న పథకాలను విస్తృతపరచడంతో పాటు మధ్యతరగతి ప్రజానీకంపై మరింత దృష్టి పెడతామని హామీ
- గత 75 ఏళ్లలో ఒక పార్టీ తరువాత మరొకటి అధికారంలోకి వచ్చినప్పటికీ మధ్యతరగతి వారు అణిచివేతకు గురవుతున్నారు

# ఆప్ మధ్యతరగతి మేనిఫెస్టో

**న్యూఢిల్లీ :** ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్ అర్వింద్ కేజ్రీవాల్ దేశంలోని మధ్య తరగతి ప్రజల కోసం ఏడు సూత్రాల 'మేనిఫెస్టో'ను బుధవారం ప్రకటించారు. వారిని వరుస ప్రభుత్వాలు అలక్షం చేశాయని, వారు 'పన్ను ఉగ్రవాదం' బాధితులు అని ఆయన ఆరోపించారు. మధ్య తరగతి భారతీయ ఆర్థిక వ్యవస్థకు అసలైన 'సూపర్ పవర్' అని, కానీ వారు సుదీర్ఘ కాలంగా అలక్ష్యానికి గురయ్యారని, వారిని పన్ను వసూలు కోసం దోపిడి చేశారని కేజ్రీవాల్ ఒక వీడియో సందేశంలో పేర్కొన్నారు. మధ్య తరగతివారం ఆందోళనలను పరిహరించడం లక్షంగా ఏడు సూత్రాల ప్రణాళికను కేజ్రీవాల్ ప్రకటించారు. విద్యా బడ్జెట్‌ను ప్రస్తుత రెండు శాతం నుంచి పది శాతానికి పెంచడం, ప్రైవేట్ పాఠశాలల ఫీజులకు గరిష్ఠ పరిమితి విధించడం ఆ డిమాండ్లలో ఉన్నాయి. నాణ్యమైన విద్య అందరికీ అందుబాటులో ఉండేందుకు ఉన్నత విద్య కోసం సబ్సిడీలను, ఉపకార వేతనాలను కూడా ఆయన ప్రతిపాదించారు. ఆరోగ్య సేవల వ్యయం పెంచవలసిన అవసరం ఉందని ఆప్ చీఫ్ స్పష్టం చేస్తూ, ఆరోగ్య బీమా ప్రీమియంలపై పన్నులు తొలగించడంతో పాటు జిడిపిలో పది శాతం పెరుగుదలను సూచించారు. ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితిని రూ. 7 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచాలని కూడా కేజ్రీవాల్ పిలుపు ఇచ్చారు. అవి మధ్య తరగతిపై భారీగా



ఆర్థిక భారం మోపుతున్నాయని ఆయన తెలిపారు. నిత్యావసర వస్తువులపై జిఎస్‌టిని తొలగించాలన్నది ఆప్ మరొక డిమాండ్. ఆ జిఎస్‌టి మధ్య తరగతి కుటుంబాలకు నష్టం కలిగిస్తోందని ఆయన అన్నారు. ప్రైవేట్, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వృద్ధులకు ఉచిత ఆరోగ్య సేవలు సహా పటిష్ఠమైన రిటైర్‌మెంట్ ప్లాన్లు మరిన్ని ఉండాలని కూడా ఆయన సూచించారు. ఇటీవలి సంవత్సరాల్లో నిలిపివేసిన వృద్ధులకు రైలు చార్జీల్లో 50 శాతం రాయితీని పునరుద్ధరించాలని కూడా కేజ్రీవాల్ కేంద్ర ప్రభుత్వానికి విజ&జప్తి చేశారు. స్వాతంత్ర్యం నాటి నుంచి మధ్య తరగతిని 'బానిస మనస్తత్వం' స్థాయికి కుదించినందుకు రాజకీయ పార్టీలను ఆయన విమర్శించారు. ఆప్ ఎంపిలు రానున్న పార్లమెంట్ సమావేశాల్లో మధ్య తరగతి వారి వాణిని వినిపించగలరని కేజ్రీవాల్ తెలియజేశారు. ఢిల్లీ శాసనసభ ఎన్నికలకు కొన్ని వారాల ముందు కేజ్రీవాల్ ఈ ప్రకటన చేశారు. ఎన్నికలు ఫిబ్రవరి 5న జరగనుండగా ఫలితాలు 8న వెలువడుతాయి. 2020లో 70 అసెంబ్లీ సీట్లకు 62 కైవసం చేసుకున్న ఆప్ వరుసగా మూడవ విడత అధికారాన్ని ఆశిస్తోంది.

**కేంద్రానికి ఏడు డిమాండ్లు**

మీడియా సమావేశంలో ఏడు డిమాండ్లను కేంద్ర ముందు కేజ్రీవాల్ ఉంచారు. ఎడ్యుకేషన్ బడ్జెట్‌ను 2 శాతం నుంచి 10 శాతానికి పెంచాలని, పీవీటీ స్కూళ్లను కూడా ఇందులో చేర్చాలని అన్నారు. ఉన్నత విద్యకు కేంద్రం సబ్సిడీలు, స్కాలర్‌షిప్‌లు ఇవ్వాలన్నారు. హెల్త్ బడ్జెట్ 10 శాతానికి తగ్గించాలని, ఆరోగ్య బీమా నుంచి పన్ను తొలగించాలని డిమాండ్ చేశారు. ఆదాయం పన్ను మినహాయింపు పరిమితిని రూ.7 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచాలన్నారు. నిత్యవాసరాలపై జీఎస్‌టీ తొలగించాలి. సీనియర్ సిటిజన్లకు రోబస్ట్ రిటైర్‌మెంట్ ప్లాన్ ఏర్పాటు చేయాలని, దేశవ్యాప్తంగా ఉచిత హెల్త్ కేర్ అమలు చేయాలని అన్నారు. రైల్వే ప్రయాణాల్లో సీనియర్ సిటిజన్లకు ఇచ్చే రాయితీలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

# ఆ ఎమ్మెల్యేపై బహిష్కరణ వేటు వేసిన జేడీయూ!

**పాట్నా/మణిపూర్ :** మణిపూర్ రాజకీయాల్లో బుధవారం కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. బీరేన్ సింగ్ నేతృత్వంలోని బీజేపీ సర్కారుకు మిత్రపక్షం జేడీయూ షాకిచ్చింది. జేడీయూకు చెందిన ఏకైక ఎమ్మెల్యే ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకున్నారు. మణిపూర్ అసెంబ్లీలో ఆయన ప్రతిపక్షం వైపు కూర్చున్నారు. ఈ పరిణామం మణిపూర్ రాజకీయాల్లో కలకలం రేపింది. కేంద్రంలోని బీజేపీ సర్కారుకు కీలక మిత్రుడిగా ఉన్న జేడీయూ మద్దతు ఉపసంహరించుకోనుందా అనే అనుమానాలు రేకెత్తాయి. గత లోక్‌సభ ఎన్నికల్లో ఏకంగా 12 ఎంపీ సీట్లు సాధించి బీజేపీ ప్రభుత్వానికి జేడీయూ ప్రధాన మిత్రపక్షంగా మారింది. ఈ నేపథ్యంలో మణిపూర్ పరిణామం రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీసింది. కానీ జేడీయూ అధిష్ఠానం అనుమతి కూడా తీసుకోకుండా ఆ పార్టీ మణిపూర్ ఎమ్మెల్యే బీజేపీ సర్కారుకు మద్దతు ఉపసంహరించుకున్నట్లు తేలింది. దాంతో జేడీయూ హైకమాండ్ ఆ ఎమ్మెల్యేను పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. కాగా 2022లో జరిగిన మణిపూర్ అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 60 స్థానాలకుగాను బీజేపీ 32 స్థానాల్లో, జేడీయూ 6 స్థానాల్లో, ఎన్‌పీపీ 5 స్థానాల్లో, ఇండిపెండెంట్‌లు 3 స్థానాల్లో విజయం సాధించాయి. ఆ తర్వాత జేడీయూకు చెందిన ఆరుగురిలో ఐదుగురు ఎమ్మెల్యేలు బీజేపీ పంచన చేరారు.




దాంతో జేడీయూకు ఏకైక ఎమ్మెల్యే మిగిలాడు. బీజేపీ బలం 37కు పెరిగింది.

**మద్దతు ఉపసంహరణపై జేడీయూ యూటర్న్..**

ఈశాన్య రాష్ట్రమైన మణిపూర్‌లో బీజేపీ ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకుంటున్నట్టు నితీష్ కుమార్ సారథ్యంలోని జేడీయూ మణిపూర్ రాష్ట్ర విభాగం ప్రకటించడం సంచలనమైన నేపథ్యంలో ఆ పార్టీ అధినాయకత్వం స్పందించింది. ఆ వార్తల్లో ఎంతమాత్రం నిజం లేదని జేడీయూ జాతీయ ప్రతినిధి రాజీవ్ రంజన్ ప్రసాద్ వివరణ ఇచ్చారు. పార్టీ జాతీయ నాయకత్వాన్ని సంప్రదించకుండా మణిపూర్ జేడీయూ రాష్ట్ర విభాగం అధ్యక్షుడు క్షేత్రమయుం బీరేన్ సింగ్ సొంతంగా ప్రకటన చేసినట్టు చెప్పారు. బీరేన్‌సింగ్‌ను క్రమశిక్షణారాహిత్యం కింద పదవి నుంచి తొలగించినట్టు వెల్లడించారు. దీనికి కొద్ది నిమిషాలకు ముందే మణిపూర్‌లోని బీజేపీ ప్రభుత్వానికి జేడీయూ మద్దతు ఉపంసహరిం చుకున్నట్టు క్షేత్రమయుం బీరేన్ సింగ్ అధికారిక ప్రకటన విడుదల చేశారు. బీజేపీకి తమ మద్దతు ఉండదని, జేడీయూ ఏకైక ఎమ్మెల్యే అబ్దుల్ నాసిర్ ఇక నుంచి ప్రతిపక్షంలో కూర్చుంటారని తెలిపారు. మణిపూర్‌లో బీజేపీ సారథ్యంలోని కూటమిలో 2022 నుంచి జేడీయూ భాగస్వామిగా ఉంది. అప్పట్ని ఎన్నికల్లో జేడీయూ నుంచి ఆరుగురు ఎమ్మెల్యేలు గెలుపొందగా, ఆ తర్వాత ఐదుగురు ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి ఎన్.బీరేన్ సింగ్ సారథ్యంలోని బీజేపీలో చేరిపోయారు.

కాగా, ఇటు బీహార్‌లోనూ, అటు కేంద్రంలోని ఎన్డీయేలోనూ నితీష్ కుమార్ జేడీయూ భాగస్వామిగా ఉంది. దీనికితోడు బీహార్‌లో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు కూడా జరగాల్సి ఉన్నాయి. ఈ నేపథ్యంలో మణిపూర్‌లోని బీజేపీ సర్కార్‌కు జేడీయూ మద్దతు ఉపసంహరించుకందంటూ ఆ పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు ప్రకటించడం సంచలనమైంది. దీంతో కొద్దిసేపటికే జేడీయూ అధినాయకత్వం అలాంటిదేమీ లేదంటూ వివరణ ఇచ్చుకుంది.


## మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన కర్ణాటక సీఎం



ఇవాళ (బుధవారం) ఉదయం కర్ణాటకలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదాల్లో మృతిచెందిన వారి కుటుంబాలకు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. ఒక్కో కుటుంబానికి రూ.3 లక్షల చొప్పున నష్టపరిహారం అందజేయనున్నట్లు ఆయన వెల్లడించారు. బుధవారం ఉదయాన్నే ఉత్తర కన్నడ, రాయ్‌చూర్ జిల్లాల్లో రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాలు జరిగాయి. ఉత్తర కన్నడ ప్రమాదంలో 11 మంది, రాయ్‌చూర్ ప్రమాదంలో నలుగురు మరణించారు. ఈ రోడ్డు ప్రమాదాల్లో మరణించిన వారికి సరైన వైద్య సదుపాయం అందేలా చూడాలని సీఎం సిద్ధరామయ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. కాగా కర్ణాటకలో బుధవారం ఉదయం రెండు ఘోర రోడ్డు ప్రమాదాలు జరిగాయి. ఉత్తర కన్నడ జిల్లాలోని యల్లాపుర సంతలో పండ్లు విక్రయించేందుకు కొంతమంది ట్రక్కులో వెళ్తుండగా ఆ ట్రక్కు అదుపుతప్పి లోయలో పడింది. ఈ ప్రమాదంలో 11 మంది మరణించారు. మరో 15 మంది గాయపడ్డారు. సావనూర్ - హుబ్బళి రహదారిపై ఈ ప్రమాదం జరిగింది. రాయ్‌చూర్ జిల్లాలోని సింధనూర్‌లో మరో రోడ్డు ప్రమాదం జరిగింది. వారు ప్రయాణిస్తున్న వాహనం అదుపుతప్పి బోల్తాపడటంతో నలుగురు అక్కడికక్కడే మృతిచెందారు. మరో 10 మంది గాయపడ్డారు.

# పెద్ద నగరంగా మహాకుంభ్

**మహాకుంభమేళా ఎలా ఉందో చూడండి..**




మహా కుంభమేళాకు భక్తులు పోటెత్తుతోన్న సంగతి తెలిసిందే. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో 45 రోజులపాటు సాగే ఈ మహాకుంభ మేళాలో దాదాపు 40 కోట్ల మంది ప్రజలు పాల్గొంటారని అధికారులు అంచనా వేస్తున్నారు. త్రివేణీ సంగమంలో స్నానాలు చేసేందుకు భక్తులు ప్రపంచం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున తరలివస్తున్నారు.

అంతరిక్షం నుంచి..

భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉండేందుకు యూపీ సర్కార్ పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసింది. భక్తుల కోసం ప్రత్యేక టెంట్లను ఏర్పాటు చేసింది. దీంతో మహాకుంభ్ ఓ పెద్ద నగరాన్ని తలపిస్తోంది. ఇందుకు సంబంధించి కొన్ని ఫొటోలను భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ తాజాగా విడుదల చేసింది. స్పేస్ సెంటర్ నుంచి కుంభమేళా ఏరియాను ఉపగ్రహాలు తీసిన ఫొటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది.

పెద్ద నగరంగా మహాకుంభ్

మహాకుంభ మేళాకు సంబంధించిన ఏర్పాట్లు చేయకముందు, చేసిన తర్వాత తీసిన ఫొటోలను ఇస్రో షేర్ చేసింది. ఆ ఫొటోల్లో గతేడాది ఏప్రిల్‌లో మహాకుంభ్ ప్రాంతం మొత్తం నిర్మానుష్యంగా కనిపిస్తుంది. ఇక డిసెంబర్ 22 నాటికి పూర్తిగా నిర్మాణాలు వెలిశాయి. ఈ నెల 10న తీసిన ఫొటోల్లో ఓ పెద్ద నగరాన్ని తలపించేలా మహాకుంభ్ ప్రాంతం కనిపించింది. ఇందుకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం నెట్టింట్లో వైరల్ అవుతున్నాయి.

భక్తుల కోసం..

జనవరి 13న ప్రారంభమైన మహా కుంభమేళా ఫిబ్రవరి 26వ తేదీ మహాశివరాత్రి సందర్భంగా ముగుస్తుంది. భక్తుల కోసం సుమారు లక్షా 60 వేల టెంట్లను, లక్షా 50 వేల టెయిలెట్లను నిర్మించారు. అంతేకాకుండా, వంద బెడ్లతో సెంట్రల్ ఆస్పత్రిని ఏర్పాటు చేశారు. అలాగే, 25 ఫస్ట్ ఎయిడ్ కేంద్రాలను కూడా ఏర్పాటు చేశారు. ఇక కుంభమేళా ప్రాంతంలో దాదాపు 125 అంబులెన్సులు అందుబాటో ఉన్నాయి. రాయ్‌బరేలీలోని ఎయిమ్స్ వైద్యులు నిత్యం అక్కడ అందుబాటులో ఉంటారు.

## 58బేటీ బచావో బేటీ పఢావో' పథకం పది సంవత్సరాలు

**న్యూఢిల్లీ:** 'బేటీ బచావో బేటీ పఢావో' పథకం పది సంవత్సరాలు పూర్తి చేసుకోవడంతో లింత వివక్షలను అధిగమించడంలో అది కీలకం అయిందని, అదే సమయంలో విద్య, తన కలల సాకారానికి అవకాశాల కల్పన బాలికకు అందుబాటులో వచ్చేలా సరైన వాతావరణాన్ని అది సృష్టించిందని ప్రధాని నరేంద్ర మోడీ బుధవారం వెల్లడించారు. బేటీ బచావో బేటీ పఢావో (బిబిబిపి) పథకాన్ని ప్రధాని 2015 జనవరి 22న హర్యానా పానిపట్‌లో ప్రారంభించారు. శిశు లింగ నిష్పత్తి (సిఎస్‌ఆర్) క్షీణతను అరికట్టడానికి, జీవన వలయంలో మహిళా సాధికారత సమస్యలు పరిష్కరించడానికి బిబిబిపి దోహదం చేస్తుంది. 'ఇప్పుడు మనం బేటీ బచావో బేటీ పఢావో ఉద్యమానికి పది సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్నాం. గడచిన దశాబ్దంలో అది పరివర్తనాత్మక, ప్రజల సాధికార పథకంగ మారింది. అన్ని వర్గాల ప్రజలను భాగస్వాములను చేసింది' అని మోడీ తెలిపారు. 'బేటీ బచావో బేటీ పఢావో' పథకం లింగ వివక్షలను అధిగమించడంలో కీలకం అయిందని, అదే సమయంలో బాలిక విద్య సౌకర్యం, తన కలల సాకారానికి అవకాశాలు పొందేటా సరైన వాతావరణాన్ని సృష్టించిందని ప్రధాని పేర్కొన్నారు.'ప్రజలు. వివిధ వర్గాల సేవా సంస్థలు అంకితభావంతో చేసిన కృషి ఫలితంగా 'బేటీ బచావో బేటీ పఢావో' గణనీయమైన మైలురాళ్లు సాధించింది' అని ప్రధాని మోడీ 'ఎక్స్'లో తన పోస్టులో తెలియజేశారు. 'చారిత్రకంగా స్వల్ప శిశు లింగ నిష్పత్తులు ఉన్న జిల్లాలు గణనీయంగా మెరుగుదలలను నమోదు చేశాయని, అవగాహన ప్రచారోద్యమాలు లింగ సమానత్వం ప్రాముఖ్యం భావనను పాదుకొల్పాయి' అని మోడీ తెలిపారు. 'అట్టడుగు స్థాయిలో ఈ ఉద్యమాన్ని చైతన్యభరితం చేసిన సంబంధిత వ్యక్తులు, సంస్థలను కొనియాడుతున్నాను. మన కుమార్తెల హక్కులను మనం ఇదే విధంగా కొనసాగిద్దాం

## మహారాష్ట్రలో ఘోర రైలు ప్రమాదం



మహారాష్ట్రలో ఘోర రైలు ప్రమాదం చోటుచేసుకుంది. పుష్పక్ ఎక్స్‌ప్రెస్ రైల్లో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో 8 మంది ప్రయాణికులు దుర్మరణం పాలయ్యారు. పుష్పక్ రైల్లో మంటలు అంటుకోగానే ప్రయాణికులు చైన్ లాగారు. రైలు ఆగగానే ప్రాణ భయంతో ట్రాక్‌లపై పరుగులు తీశారు. అదే సమయంలో మరో ట్రాక్‌పై వచ్చిన బెంగళూరు ఎక్స్‌ప్రెస్ రైలు వారిని ఢీకొట్టింది. దాంతో ఆరుగురు ప్రయాణికులు అక్కడికక్కడే చనిపోయారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. పరిస్థితులను బట్టి చూస్తే మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నది. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు.

## ఆప్ హెల్త్ స్కామ్, రూ.382 కోట్ల అవినీతి: కాంగ్రెస్



**న్యూఢిల్లీ:** అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న తరుణంలో ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వంపై కాంగ్రెస్ సంచలన ఆరోపణలు చేసింది. ఆప్ ప్రభుత్వం ఆరోగ్య శాఖలో రూ.382 కోట్ల స్కామ్‌కు పాల్పడిందని కాంగ్రెస్ సీనియర్ నేత, ఏఐసీసీ కోశాధికారి అజయ్ మాకెన్ బుధవారంనాడు ఆరోపించారు. కాగ్ 14 నివేదికల్లో ఒక నివేదిక ఆరోగ్య శాఖలో స్కామ్‌కు సంబంధించినదని అన్నారు. "అవినీతిపై పోరాటం చేస్తామని అధికారంలోకి వచ్చిన కేజ్రీవాల్ ఆ తర్వాత అవినీతిలో కూరుకుపోయారు. అప్పట్లో కాగ్ నివేదక ఆధారం చేసుకుని కాంగ్రెస్‌పై ఆవినీతి ఆరోపణలు చేశారు. ఈరోజు అరవింద్ కేజ్రీవాల్‌పై 14 కాగ్ నివేదికలు తీవ్ర ఆరోపణలు చేశాయి. ఇందులో రూ.382 కోట్ల హెల్త్ రిలేటెడ్ స్కామ్ జరిగినట్టు కాగ్ పేర్కొన్న నివేదక కూడా ఉంది" అని మాకెన్ మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. మూడు ఆసుపత్రులకు టెంటర్‌కు మించి రూ.382.52 కోట్లు వెచ్చించినట్టు కాగ్ నివేదిక చెబుతోందని, తమ అక్రమాలు ఎక్కడ బయడతాయోననే కారణంతోనే ఆ నివేదికలను అసెంబ్లీలో ప్రవేశపెట్టకుండా నిలిపివేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఢిల్లీలో ఆసుపత్రుల నిర్మాణంలో జరిగిన జాప్యంపై మాకెన్ మాట్లాడుతూ, పదేళ్లలో మూడు ఆసుపత్రులే సిద్ధం చేశారని, అవి కూడా కాంగ్రెస్ హయాంలో ప్రారంభించినవేనని అన్నారు. ఇందిరాగాంధీ ఆసుపత్రి ఏర్పాటులో ఐదేళ్లు, బురారి ఆసుపత్రిలో ఏర్పాటులో ఆరేళ్లు, మౌలానా ఆజాద్ డెంటల్ ఆసుపత్రి విషయంలో మూడేళ్లు జాప్యం జరిగిందన్నారు. దీంతో ఇందిరాగాంధీ ఆసుపత్రి అదనంగా రూ.314 కోట్లు, బురారి ఆసుపత్రికి అదనంగా రూ.41 కోట్లు, మౌలానా ఆజాద్ డెంటల్ కాలేజీకి రూ.26 కోట్లు అదనంగా ఖర్చు చేశారన్నారు. 2016-17 నుంచి 20-21-22 వరకూ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బడ్జెట్ రూ.2,625 కోట్లు మంజూరైతే ఆ డబ్బు ఖర్చు చేయకపోవడం వల్ల నిధులు లాప్స్ అయ్యాయని, కోవిడ్ మహమ్మార సమయంలో కేంద్రం మంజూరుచేసిన నిధుల్లో 56 శాతం నిధులను ప్రజారోగ్యం, సంక్షేమానికి వినియోగించడంలో ఆప్ ప్రభుత్వం విఫలమైందన్నారు. ఆసుపత్రుల్లో పడకలు, ఇతర సౌకర్యాలను కూడా కాగ్ తనిఖీ చేసిందని, సిబ్బంది కొరత ఉన్నట్టు గుర్తించిందని చెప్పారు. రాజీవ్ గాంధీ, జనక్‌పురి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల్లో డాక్టర్ల కొరత 50 నుంచి 74 శాతం, నర్సుల కొరత 73 నుంచి 96 శాతం ఉందని అన్నారు. కాగా, 70 అసెంబ్లీ స్థానాలున్న ఢిల్లీకి ఒకే విడతలో ఫిబ్రవరి 5న పోలింగ్ జరుగనుంది. ఫిబ్రవరి 8న ఓట్ల లెక్కింపు ఉంటుంది. 699 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు.

## భార్యతో సెల్ఫీ..మూల్యం చెల్లించుకున్న మావోయిస్ట్ అగ్రనేత చలపతి



**న్యూఢిల్లీ:** దశాబ్దాలుగా భద్రతా బలగాలకు చిక్కకుండా ముప్పతిప్పలు పెట్టిన మావోయిస్టు అగ్రనేత, సెంట్రల్ కమిటీలో కీలక సభ్యుడు చలపతి అలియాస్ జయరాం రెడ్డి ఎట్టకేలకు ఛత్తీస్‌గఢ్-ఒడిసా సరిహద్దులో గత వారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో మరణించాడు. ఈ ఎన్‌కౌంటర్‌లో 20 మందికి పైగా మావోయిస్టులు హతం కావడం, ముఖ్యంగా రూ.కోటి రివార్డు ఉన్న అగ్రనేత చలపతి మరణించడంతో ఇది భద్రతా దళాల కీలక విజయమైంది. చలపతిని భద్రతా దళాలు ఎలా గుర్తించారు? అందుకు ఉపకరించిన కీలక ఆధారం ఏమిటి? చలపతి తన భార్య అరుణ అలియాస్ చైతన్య వెంకట్ రవితో సెల్ఫీ తీసుకోవడమే ఆయన కొంపముంచిందని, అందుకు మూల్యంగా ఆయన ప్రాణాలు కోల్పోయారని తెలిసింది. ఆంధ్ర ఒడిశా బోర్డర్ స్పెషల్ జోనల్ కమిటీ (ఓవోబీఎస్‌జడ్‌సీ) డిప్యూటీ కమాండర్‌గా అరుణ ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో 2016 మేలో మావోయిస్టులు, భద్రతా బలగాలకు మధ్య ఎన్‌కౌంటర్ జరిగింది. ఆ ఎన్‌కౌంటర్ తర్వాత ఒక స్మార్ట్‌ఫోన్‌ను బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. అందులో చలపతి తన భార్య అరుణతో తీసుకున్న సెల్ఫీ కనబడింది. ఈ సెల్ఫీనే భద్రతా దళాలు చలపతిని గుర్తించడానికి సాయపడింది. చిత్తూరు జిల్లాకు చెందిన చలపతి ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్‌లో ప్రధానంగా తన కార్యకలాపాలు సాగుస్తూ వస్తున్నారు. అయితే బస్తర్‌లో ఇటీవల తరచు ఎన్‌కౌంటర్లు జరుగుతుండటంతో సేఫర్ ఆపరేషనల్ జోన్‌గా ఒడిశా సరహద్దు సమీపానికి ఆయన షిఫ్ట్ అయ్యారు. మిలటరీ తరహా వ్యూహాలు, గెరిల్లా యుద్ధతంత్రంలో చలపతి నేర్పరని అధికారులు తెలిపారు. ఒడిశాలోని నయాగఢ్ జిల్లాలో 2008 ఫిబ్రవరిలో జరిగిన కీలక దాడి వెనుక చలపతి ప్రధాన సూత్రధారిగా ఉన్నాడు. ఈ దాడి ఘటనలో 13 మంది భద్రతా సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన అనంతరమే చలపతిపై రూ.కోటి రివార్డును ప్రకటించారు

# దుండిగల్ లో అధికారుల నిర్లక్ష్యంతో ఆగిపోయిన టెండర్లు





**మున్సిపల్ కౌన్సిల్ లో తీర్మానం ఉన్నా ముందుకు సాగని అభివృద్ధి పనులు**

**తీర్మానం జరిగి రెండు సంవత్సరాలు గడుస్తున్నా అభివృద్ధికి నోచుకోని వైనం**

**తీర్మానం సరే టెండర్లు ఎప్పుడంటూ అధికారులను నిలదీసిన కౌన్సిలర్ జక్కుల కృష్ణా యాదవ్**

**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి జనవరి 22:** అధికారుల అవగాహన రాహిత్యం,ప్రజలకు శాపంగా మారుతుంది,దుండిగల్ మున్సిపాలిటీ మున్సిపల్ కౌన్సిల్ లో తీర్మానం జరిగి సంవత్సరాలు గడుస్తున్నా అభివృద్ధి పనుల టెండర్లకు నోచుకోక పోవడంతో అభివృద్ధి పనులకు గ్రహణం పడుతుంది 3వ వార్డులో కోటి 50 లక్షల పనులు మున్సిపల్ కౌన్సిల్ లో ఆమోదం పొంది రెండు సంవత్సరాలు అవుతున్నా టెండర్లకు నోచుకోవడం లేదంటూ స్థానిక మూడవ వార్డు కౌన్సిలర్ జక్కుల కృష్ణా యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు.
బుధవారం దుండిగల్ లోని ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో వివరాలు వెల్లడిస్తూ కౌన్సిలర్ జక్కుల కృష్ణా యాదవ్ మాట్లాడుతూ 2023 లో తన వార్డు లో ఎలెక్ట్రికల్ ట్రాన్స్ఫార్మర్స్ ,పోల్స్ షిఫ్టింగ్ కోసం 15 లక్షల ,అదే సంవత్సరం పెద్ద చెరువు నాలా నిర్మాణానికి 15 లక్షలు,హెచ్ డి పి పి వాటర్ పైప్ లైన్ కొరకు 5 లక్షలు ,2022-2023 లో ముదిరాజ్ భవన నిర్మాణానికి 30 లక్షలు,2023-24 లో ముస్లిం మైనార్టీ కమ్యూనిటీ భవన నిర్మాణానికి 40 లక్షలు సుమారు కోటి 50 లక్షల అభివృద్ధి పనులకు నిధులు కేటాయించి,కౌన్సిల్ లో తీర్మానం పొందితే ఇప్పటి వరకు టెండర్లను పిలువలేదన్నారు,మున్సిపల్ అధికారుల అవగాహన రాహిత్యంతో అభివృద్ధి పనులకు ఆటంకం కలుగుతుందన్నారు,పనులు కోసం ఎపుడు అడిగినా అదిగో ఇదిగో అంటూ కాలయాపన చేసారని మండి పడ్డారు. మున్సిపల్ అధికారులు లోకల్ బాడీ పదవీకాలం ముగుస్తుండడంతో 40 లక్షల రూపాయలతో మున్సిపల్ ఆమోదం పొందిన ముస్లిం మైనారిటీ కమ్యూనిటీ భవన నిర్మాణం పనులు శంకుస్థాపనకు కమిషనర్ ను అడుగుతే మేమెందుకు మీరే ప్రారంభించుకోండి, మేము బిజీగా ఉన్నాము అంటేనే నిర్మాణానికి రెండు రోజుల క్రితం తాను శంకుస్థాపన చేశాను అన్నారు. ఈ విషయం పై అవగాహనా లేని అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు తప్పుడు స్టేట్ మెంట్ లు ఇచ్చి అడ్డుకునే ప్రయత్నం సమంజసం కాదన్నారు, గతంలో వారు పదవి కాలం లో ఉన్నపుడు ఎన్నో అక్రమాలు చేసారని తీర్మానాలు లేకుండా చేసిన భవనాలు ఇంకా శిథిలావస్థలో అలాగే ఉన్నాయి అన్నారు. అటువంటి వారు తమ పై ఆరోపణలు చేయడం విడ్డూరం అన్నారు. తమ హయాంలో తీర్మానం అయిన పనుల కోసం కౌన్సిల్ సమావేశాల్లో పలుమార్లు అధికారులను నిలదీసిన పెడచెవిన పెట్టారని కౌన్సిలర్ జక్కుల కృష్ణా ఆవేదన వ్యక్తం చేశారు,3వ వార్డు లోనే కోటి 50 లక్షల పనులు అభివృద్ధి పనులు ఆగిపోయాయని మున్సిపాలిటీలోని మిగతా వార్డులలో ఇదే పరిస్థితి కొనసాగుతుందన్నారు, పనులు ప్రారంభించనపుడు కౌన్సిల్ లో తీర్మానం చేయడం ఎందుకని అధికారులను విలేకరుల సమావేశం లో నిలదీశారు,మున్సిపల్ కమిషనర్ కె.సత్యనారాయణ రావు,ఏఈ సురేందర్ నాయక్ నిర్లక్ష్యంతోనే అభివృద్ధి పనులకు గ్రహణం పట్టిందన్నారు, జక్కుల ఎన్నో మంచి పనులు చేశారు- మైనారిటీ అధ్యక్షులు అక్రమ్ ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీ నాయకులు అక్రమ్ మాట్లాడుతూ దుండిగల్ గ్రామంలో 600 కు పైగా జనాభా కలిగివున్న మైనార్టీలకు కమ్యూనిటీ భవనం లేదన్నారు,భవన నిర్మాణానికి అధికారుల ఆమోదంతో నే కౌన్సిలర్ జక్కుల మంగళవారం శంకుస్థాపన చేసారన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మిడిమిడి జ్ఞానం తో పత్రికల్లో స్టేట్ మెంట్ లు ఇచ్చి అడ్డుకోవడం సరి కాదన్నారు, ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ నాయకులు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ముదిరాజు లను బీసీ ఏ గ్రూపులో వెంటనే చేర్చాలి

**బీసీల రిజర్వేషన్లు తేల్చిన తర్వాతే స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించాలి**

**స్థానిక ఎన్నికల్లో ముదిరాజులకు ప్రత్యేక రిజర్వేషన్ ఇవ్వాలి**

**ముదిరాజ్ ప్రజా చైతన్య బస్ యాత్ర లో శివ రామచంద్రన్ ముదిరాజ్ డిమాండ్**



**షణ్ముఖ వెలుగు పెబ్బేరు మండలం ప్రతినిధి జనవరి 22:** తెలంగాణ రాష్ట్రంలో ముదిరాజు లు ఐకమత్యంతో ఉంచడానికి రాజకీయంగా ఎదగడానికి తెలంగాణ రాష్ట్రంలో శివ రామచంద్ర ముదిరాజ్ ప్రజా చైతన్య బస్సు యాత్ర లో భాగంగా బుధవారం పెబ్బేరు కు చేరుకున్న యాత్ర సభ్యులను స్థానిక ముదిరాజ్ సంఘాల జిల్లా ముఖ్య నాయకులు స్వాగతం పలికారు. మహాత్మ జ్యోతిరావు పూలే, సుభాష్ చంద్రబోస్ విగ్రహాలకు పూల మాలలు వేసిన అనంతరం శివ రామచంద్రన్ ముదిరాజ్ మాట్లడుతూ జరిగిన సాధారణ ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వాగ్దానం చేసిన విధంగా ముదిరాజు లు యొక్క ప్రధాన డిమాండ్లు బిసి- డి నుండి బిసి - ఎ లోకి మార్చి మాట నిలబెట్టుకోవాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన విధంగానే బీసీ రిజర్వేషన్లు చేసిన తర్వాతనే స్థానిక సంస్థ ఎన్నికలను నిర్వహించాలని తెలిపారు రిజర్వేషన్ దామాషా పద్ధతిపై బీసీ వర్గాలు నష్టపోవడం జరుగుతుందని బీసీలకు రిజర్వేషన్ శాతాన్ని ప్రకటించిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణలో దాదాపు 60 లక్షలకు పైగా ఉన్న ముదిరాజులకు ప్రత్యేక రిజర్వేషన్లు వర్తింప చేసేటట్లు రిజర్వేషన్లను ప్రభుత్వం ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. ముదిరాజ్ కులస్థులు ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడి ఉండటం వల్ల ప్రస్తుతం జరుగుతున్న ఆర్థిక నష్టాలను , సామాజిక వెనకబాటు, రాజకీయ వెనకబాటు తనం గూర్చి చెప్తూ వాటిని రూపుమాపాలనే ఉద్దేశ్యంతో యాత్ర చేస్తున్నామని దానికి యువ ముదిరాజుల తోడ్పాటు ఎంతో కీలకమన్నారు. తర్వాత రాష్ట్ర ప్రభుత్వంను ఉద్దేశించి పండగ సాయన్న జయంతి, వర్ధంతి ల వేడుకలను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. అదే విధంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి పార్టీ కూడా ముదిరాజ్ సోదర, సోదరీమణులకు ఖచ్చితంగా అధిక సంఖ్యలో టికెట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు . యాత్రకు బీఎస్పీ నాయకులు సత్యం సాగర్ సంఘీభావం తెలిపారు. బస్సు యాత్రకు సహకరించిన కుల పెద్దలు , వివిధ పార్టీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గోనెల బాల స్వామి, గోనెల సహదేవుడు పెద్ద కురుమూర్తి సోప్పరి బీచుపల్లి గోడుగు శాంతన్న, సంగనమోని శ్రీనివాసులు, చింతకాయల భీముడు, చింతకాయల కర్రెన్న , గౌడుగు బాను, కటికల వినోద్, గోనెల గణేష్, గోనెల అరవింద్, చింతకాయల సురేష్, జజ్జల సాయి, కటికల శరణ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బైరి నవీన్ గౌడ్ జన్మదిన వేడుకలు

**జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**షణ్ముఖ వెలుగు కాప్రా సర్కిల్ ప్రతినిధి జనవరి 22:** కాప్రా డివిజన్ బిఆర్ ఎస్ పార్టీ నాయకుడు బిఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్టు ప్రతినిధి బైరి నవీన్ గౌడ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం కాప్రా డివిజన్ మల్లారెడ్డి గార్డెన్ లో జరిగిన వేడుకల్లో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు . అనంతరం ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజా సేవలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని బిఎల్ఆర్ ట్రస్ట్ ద్వారా స్థానిక ప్రజలకు అందుబాటులో ఉంటూ ట్రస్ట్ ద్వారా పేద ప్రజలకు సహాయం చేయాలని, ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు బిఆర్ ఎస్ పార్టీ పలు డివిజన్ ల నాయకులు కార్యకర్తలు బిఎల్ ఆర్ ట్రస్టు సభ్యులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఈ నెల 30 న కోరుట్లలో జరిగే బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర మహాసభ పోస్టర్లు విడుదల



**షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి జనవరి 22:** బీడీ పరిశ్రమలో పనిచేసే కార్మికుల హక్కులు సంక్షేమ పథకాలు అమలు కొరకు బీడీ కార్మిక ప్రదర్శన కార్మిక క్షేత్రంలో ని కోరుట్లలో ఈనెల 30న జయప్రదం చేయాలని ఎఐటియుసి బీడీ కమిటీ జిల్లా ఉపాధ్యక్షులు మునుగూరి హన్మంత్ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర రెండవ మహా సభలు జగిత్యాల జిల్లా కోరుట్ల డివిజన్ కేంద్రంలో జరుగుతున్నందున అన్ని మండలాల నుండి భారీ సంఖ్యలో కార్మికులు తరలి రావాలని కోరారు. పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం బీడీ పరిశ్రమపై జీఎస్టీ రద్దు చేయాలని కనీస పెన్షన్ 5000 రూపాయలు అమలు చేయాలని పిఎఫ్ పొందిన బీడీ కార్మికులకు జీవన భృతిని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎఐటియుసి బీడీ కమిటీ జిల్లా ఉపాధ్యక్షులు మునుగూరి హన్మంతు కల్వకోట కార్యదర్శి బెంఖం గంగరాజం, సహా కార్యదర్శి గుగ్గిల గంగాధర్, ఇట్యాల లక్ష్మీరాజం భీమారం కార్యదర్శి పల్లి రాములు, బీడీ సంఘం నాయకురాలు ఎం. మాధురి, దేశాయి పేట కార్యదర్శి రాజారెడ్డి, కాచారం కార్యదర్శి మునుగూరి గంగ నర్సయ్య, బీడీ కార్యవర్గం తదితరులు పాల్గొన్నారు

## కోనేరులో గుర్తుతెలియని బాలుని మృతదేహం లభ్యం





**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి జనవరి 22:** కుత్బుల్లాపూర్ జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధి మహాదేవ పురంలోని గుట్ట మీద ఉన్న శివాలయం కోనేరు లో గుర్తు తెలియని బాలుడు గల్లంతు కాగా నిన్న స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న జగద్గిరిగుట్ట పోలీసులు డి ఆర్ ఎఫ్ బృందం సహాయం తో గాలింపు చర్యలు చేపట్టారు. గత 24 గంటల నుండి గాలింపు చర్యలు చేపట్టడంతో ఎట్టకేలకు నాలుగు గంటల ప్రాంతంలో మృతదేహం లభ్యమైంది. బాలుడు ఎవరూ ఎక్కడి వ్యక్తి అనేది కూడా ఇంకా తెలియలేదు ఎటువంటి ఫిర్యాదు రాకపోవడంతో సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు చేపడుతున్న జగద్గిరిగుట్ట పోలీసులు తెలిపారు. సీసీ కెమెరాల్లో ముగ్గురు చిన్నారులు కోనేరు వైపు నడుచుకుంటూ వెళ్లిన దృశ్యాలు ఉండటం తో ఆధారంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు జగద్గిరిగుట్ట సీఐ తెలిపారు.

## ప్రాణాపాయ స్థితిలో ఉన్న గర్భిణీ కి ప్లేట్ లెట్స్ దానం చేసిన యువ శక్తి ఫౌండేషన్

**రక్తదానం - ప్రాణదానం వనపర్తి జిల్లా యువశక్తి ఫౌండేషన్ ప్రెసిడెంట్ కాగితాల మధు**




**షణ్ముఖ వెలుగు పెబ్బేరు మండలం ప్రతినిధి జనవరి 22:** ప్రాణాన్ని రక్షించేందుకు యువ శక్తి ఫౌండేషన్ సభ్యులు ముందుకు వచ్చి తెల్ల రక్త కణాలు దానం చేశారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా యువ శక్తి ఫౌండేషన్ అధ్యక్షుడు కాగితాల మధు మాట్లాడుతూ పెబ్బేరు మండలం కంచిరావుపల్లి గ్రామానికి చెందిన అనిత ప్రసవం కోసం పాలమూరు జిల్లా ఏరియా హాస్పటల్ లో అడ్మిట్ చేశారు పరీక్షించిన వైద్యులు తెల్ల రక్తకణాలు చాలా తక్కువ ఉన్నాయని వెంటనే ఎక్కించాలి అని వైద్యులు చెప్పడంతో ఓ పాజిటివ్ కోసం ఉమ్మడి పాలమూరు జిల్లా బ్లడ్ బ్యాంకులలో మొత్తం వెతికినా దొరకక పోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనలో పడ్డారు. ఎవరు ముందుకు రాకపోవడంతో కనిపించిన వారందరిని అడగడంతో యువశక్తి ఫౌండేషన్ అండగా ఉంటుందనే విషయం స్థానికుల ద్వారా తెలుసుకున్న కుటుంబ సభ్యులు యువశక్తి ఫౌండేషన్ ని ఆశ్రయించినట్లు ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కాగితాల మధు తెలిపారు. మానవతా దృక్పథంతో సాటి గర్భిణీ ప్రాణాల్ని కాపాడాలని నిర్ణయించుకున్న ఫౌండేషన్ సభ్యులు వెంటనే ఫౌండేషన్ సభ్యులు రవి తో ప్లేట్ లెట్స్ దానం చేసి గర్భిణీ స్త్రీ కి అండగా నిలబడ్డారు. అదే విధంగా ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేసి ఆదర్శంగా నిలవాలని యువతకు పిలుపునిచ్చారు. ఎంతో మంది గర్భిణీ స్త్రీలు, క్యాన్సర్, డయాలసిస్, డెంగ్యూ, రక రకాల ఆపరేషన్ ల కోసం రక్తం దొరక్క ఇబ్బంది పడుతున్న సమయంలో యువత ముందుండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు, ఫౌండేషన్ శ్రీను ,రాజేష్, శివ, నటరాజ్, మహేష్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తా



**- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**షణ్ముఖ వెలుగు కాప్రా సర్కిల్ ప్రతినిధి జనవరి 22:** ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం చర్లపల్లి డివిజన్ పరిధిలోని కుషాయిగూడ లో 18 లక్షల రూపాయల నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు స్థానిక కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్ తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గానికి శక్తివంచన లేకుండా అభివృద్ధికి కృషి చేస్తున్నానని ప్రభుత్వం సహకరిస్తే ఇక ముందు ముందు చాలా అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి డిజిఎమ్ సతీష్ ఎఇ సందీప్ బిఆర్ ఎస్ పార్టీ నాయకులు మహేష్ గౌడ్ శివ గౌడ్, చక్రపాణి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ పొలిటికల్ జేఏసీ శ్రీరంగాపూరం మండల అధ్యక్షునిగా నాగరాజు యాదవ్



**షణ్ముఖ వెలుగు శ్రీరంగాపురం మండలం ప్రతినిధి జనవరి 22:** పొలిటికల్ జేఏసీ శ్రీరంగాపూరం మండల అధ్యక్షునిగా తాటి పాముల గ్రామానికి చెందిన గౌనికాడి నాగరాజు యాదవ్ ను నియమిస్తూ రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు బుధవారం రాచాల యుగంధర్ గౌడ్ చేతుల మీదుగా నియామక పత్రం నాగరాజు యాదవ్ కు అందించారు . ఈ సందర్భంగా నాగరాజు యాదవ్ మాట్లాడుతూ బీసీలను చైతన్యం చేసి బీసీల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని,బీసీల రాజ్యాధికారం కోసం పాటు పడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అధ్యక్షుడు వనం తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకు ఖచ్చితంగా ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తాం



**షణ్ముఖ వెలుగు శ్రీరంగాపురం ప్రతినిధి జనవరి 22:** శ్రీరంగాపురం మండల పరిధిలోని నాగరాల వెంకటాపురం గ్రామాల్లో బుధవారం రోజు అధికారులు గ్రామ సభలు నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తామని తెలిపారు. గ్రామసభల్లో అధికారులు రైతు భరోసా,రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి పథకాల లబ్ధిదారులను ఎంపిక చేశారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు,గ్రామ ప్రజలు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సభలో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి జనవరి 22 :**మెట్ పల్లి మండలం బండ లింగాపూర్ గ్రామం లో ప్రభుత్వం చేపట్టిన నాలుగు సంక్షేమ పథకాల గురించి నిర్వహించిన గ్రామ సభ లో పాల్గొన్న మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ మాట్లాడుతూ అర్హులందరికీ కచ్చితంగా ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు వస్తాయి ఎవరు కూడా అధైర్య పడవద్దని ఇప్పుడు రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగుతుందని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి అని అన్నారు. ఈ గ్రామ సభలో మెట్ పల్లి తహసీల్దార్ శ్రీనివాస్ స్పెషల్ ఆఫీసర్, అధికారులు, ఎన్ ఎస్ యూ ఐ కోరుట్ల నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దల భరత్ రాజ్, మెట్ పల్లి పట్టణ ఎన్ ఎస్ యూ ఐ వైస్ ప్రెసిడెంట్ సమీర్ సర్కార్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## రేషన్ కార్డులను పంపిణీ చేసిన తర్వాతనే సంక్షేమ పథకాలను అమలు చేయాలి-సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి ఉస్మాన్



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి జనవరి 22 :** సంక్షేమ పథకాలు అమలు చేయడానికంటే ముందు రేషన్ కార్డులను పంపిణీ చేసి ఆ తరువాతే సంక్షేమ పథకాల అమలు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి ఉస్మాన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మెట్ పల్లి మండల కేంద్రంలో అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ పథకాలను అమలు చేయాలని కోరుతూ ప్రభుత్వ పథకాలైన ఇందిరమ్మ ఇల్లు రైతు భరోసా మిగిలిన పథకాలకు అర్హులను ఎంపిక చేయాలంటే రేషన్ కార్డు ఆధారం అన్నారు. ఆ రేషన్ కార్డులను ఇవ్వకుండా లబ్ధిదారుల ఎంపిక చేయటం కారణంగా ప్రజల్లో గందరగోళం నెలకొందన్నారు నిజమైన లబ్ధిదారులు నష్టపోయే అవకాశం ఉందన్నారు. కావున ప్రభుత్వ పెద్దలు ఈ విషయంపై స్పందించి ముందు రేషన్ కార్డులను మంజూరు పంపిణీ చేసిన తర్వాత ఆ రేషన్ కార్డుల ఆధారంగా ప్రభుత్వ పథకాలలో లబ్ధిదారుల ఎంపిక చేయాలని ఆయన కోరారు.

## బచ్చు మహేష్ కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర రా రైస్ మిల్స్ అసోసియేషన్ తరపున అండగా ఉంటాం



**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి జనవరి 22:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని స్థానిక ఝాన్సీ రోడ్ కు చెందిన మహేష్ ఇండస్ట్రీ రైస్ మిల్ యజమాని బచ్చు మహేష్ అనారోగ్యంతో మంగళవారం మరణించడంతో రాష్ట్ర రా రైస్ మిల్లుల అసోసియేషన్ అధ్యక్షులు పాడి గణపతి రెడ్డి బుధవారం బచ్చు మహేష్ నివాసంలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు, అనంతరం గణపతి రెడ్డి మాట్లాడుతూ అసోసియేషన్ తరపున బచ్చు మహేష్ కుటుంబానికి అండగా నిలబడాలని భరోసా ఇచ్చారు మహేష్ రైస్ మిల్లులో జరిగిన నష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి తగు పరిష్కారం వచ్చేలా చేస్తామన్నారు, గణపతి రెడ్డి వెంట రైస్ మిల్ అసోసియేషన్ సభ్యులు పోచమ్మల ప్రవీణ్, జగిత్యాల జిల్లా రా రైస్ మిల్లుల అధ్యక్షులు శ్రీనివాస్, కార్యదర్శి మైలారపు రాంబాబు, కొత్త వాసు, లింగ ఉదయ్ కుమార్, దువ్వ రాజు, బట్టు ప్రవీణ్, కొత్త శంకర్, నరేందర్,నిర్మల్ జిల్లా మిల్లరు గంగారెడ్డి, వెంకట్ రావు, వెంకటేష్, కొత్త గణేష్, పడిగెల శ్రీనివాస్ తదితరులున్నారు

# మైనర్ పిల్లలు వాహనాలు నడిపితే తల్లిదండ్రులకు జైలు శిక్ష











**– జిల్లా రవాణ శాఖ అధికారి వి.లక్ష్మణ్**

**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి జనవరి 22** జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం, సడక్ సురక్షా అభియాన్ -జాగ్రత్త కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఎల్లారెడ్డి పేట మండలములోని రాచర్ల బొప్పాపూర్ గొల్లపల్లి లలోని ప్రైవేటు పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి ట్రాఫిక్ నియమాలు ప్రమాదాల పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా రవాణాశాఖ అధికారి వి లక్ష్మణ్ మాట్లాడుతూ విద్యార్థులకు నిర్వహించే ప్రతి క్రీడ లో నిబంధనలు ఉన్నట్టుగా వాహనాల డ్రైవింగ్ చేస్తున్నప్పుడు కూడా నిబంధనలు ఉంటాయన్నారు. ఆ నిబంధనలను పాటిస్తూ వాహనాలను నడుపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ ఇనిస్టిట్యూట్ అఫ్ డ్రైవింగ్ ఎడ్యుకేషన్ స్కిల్స్ టిఐడిఇఇస్ ప్రిన్సిపాల్ దొరయ్ మురుగన్ పాల్గొని విద్యార్థులకు డ్రైవింగ్ ఎవరు చేయాలి, ఎలా చేయాలి నియమాలు, మైనర్లు వాహనాలు నడిపితే పడే శిక్ష ల గురించి వివరించారు. పద్దెనిమిది సంవత్సరాలు నిండిన వారే డ్రైవింగ్ లో ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ లో ట్రైనింగ్ తీసుకుని లైసెన్స్ పొంది డ్రైవింగ్ చేయాలని సూచించారు . కార్యక్రమంలో పాల్గొన్న మోటారు వాహనాల తనిఖీ అధికారి వంశీదర్ మాట్లాడుతూ పాఠశాల ల వాహనాల డ్రైవర్లు బస్సులు నడిపే సమయములో తప్పకుండ సహాయక వ్యక్తి ఆధ్వర్యంలో బస్సు నడపాలని తెలిపారు. మద్యం తాగి డ్రైవింగ్ చేయ వద్దని మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలను నడపరాదని విద్యార్థులతో మాట్లాడుతూ 18 ఏళ్లు లేని మైనర్లు అయిన మీరందరూ డ్రైవింగ్ చేస్తే మీ తల్లిదండ్రులకు జైలుశిక్ష పడుతుందని తెలిపారు. విద్యార్థులు,పిల్లలు పద్దెనిమిది సంవత్సరాలు పూర్తయిన తర్వాతనే డ్రైవింగ్ నేర్చుకోవాలని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు ఖాళీ సమయం లో ఇతర స్కిల్స్ పై శ్రద్ద వహించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో సహాయక మోటారు వాహన తనిఖీ అధికారి పృథ్వీరాజ్ వర్మ మైనర్లమైన తాము వాహనములు నడపమని దైవసాక్షిగా ప్రమాణం చేస్తున్నామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.

### ఇటుక బట్టీల వలస

## కార్మికుల పిల్లల వద్దకే తరలి వెళ్ళిన ప్రభుత్వ పాఠశాల



**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి జనవరి 22:** ఒరిస్సా రాష్ట్రం నుండి వలస వచ్చిన ఇటుక బట్టీ కూలీల పిల్లలు 17 మంది తల్లి దండ్రులతో పని చేస్తూ బాల కార్మికులు గా మారనున్న పిల్లల వద్దకే ప్రభుత్వ పాఠశాల తరలి వెళ్ళింది. వారందరికీ చదువుకొనే అవకాశం లభించింది. చదువు రాకుండా అక్షర జ్ఞానం లేకుండా భవిష్యత్తు అంధకారం కాకూడదనే ఆలోచనతో ఎల్లారెడ్డి పేట మండలంలోని గొల్లపల్లి సమీపంలో ఇటుక బట్టీల లో కూలీ పని చేస్తూ జీవిస్తున్న వలస కార్మికుల పిల్లలకు చదువు నేర్పించాలని నిర్ణయించిన మండల విద్యాధికారి గాలి పెల్లి కృష్ణ హరి రాచర్ల గొల్లపల్లి పరిసర ప్రాంతంలో ఏ ఎన్ బి ఇటుక బట్టి ఏర్పాటు చేయగా అక్కడ ఒరిస్సా కార్మికుల పిల్లలకు అందుబాటులో పాఠశాల లేక పోవడంతో చదువుకునే అవకాశం లేక చిన్న పిల్లలు తల్లి దండ్రులకు ఇటుక బట్టీ పనులలో సహాయ పడుతూ బాల కార్మికులుగా వుంటున్న పరిస్థితిని ఎంఈవో కృష్ణ హరి గుర్తించారు. వారందరికీ ఉన్న చోటనే ప్రాథమిక పాఠశాలను ఏర్పాటు చేయాలని భావించిన జిల్లా విద్యాశాఖాధికారి ఉన్నత అధికారుల అనుమతితో వలస కార్మికుల పిల్లలు ఉన్న చోటనే ప్రభుత్వ పాఠశాలను ప్రారంభించారు ఎంఈఓ కృష్ణ హరి ప్రతి సంవత్సరం ఒరిస్సా నుంచి ఇటుక బట్టీ లలో పని చేయుటకు కార్మికులు వస్తుండటం,వారి పిల్లలకు విద్యా సౌకర్యాలు లేక వారి బంగారు భవిష్యత్తు చదువుకు దూరం అవుతుందని వలస కార్మికుల పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఇటుక బట్టీల యాజమాన్యాన్ని ఎం ఈ ఓ ఒప్పించి వారు పని చేస్తున్న చోటనే ప్రభుత్వ పాఠశాల ఏర్పాటు చేశారు. అక్కడున్న 17 మంది ఒరిస్సా వలస కార్మికుల పిల్లలకు విద్యాబోధన చేయుటకు మండల విద్యాధ్షిరి కారి చర్యలు చేపట్టారు. వలస కార్మికుల పిల్లల వద్దకే తరలి వెళ్ళిన ప్రభుత్వ పాఠశాల ఏర్పాటు కార్యక్రమంలో బొప్పాపూర్ స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు మధు మాలతి విద్యార్థులకు అవసరమయిన పాఠ్యపుస్తకాలు, నోటు బుక్కులు, పెన్సిల్స్ అందించారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి మనిషికి కూడు, గుడ్డ, గూడు ఎంత ముఖ్యమో విద్య కూడా అంతే ముఖ్యమని అన్నారు. మనిషికి మూడో నేత్రం విజ్ఞాన నేత్రం అని భావించాలని ఏ ఒక్క చిన్నారి చదువుకు దూరం కాకూడదని తెలిపారు. అందుకే వలస కార్మికుల పిల్లలకు వారు పని చేస్తున్న చోటనే ప్రభుత్వ పాఠశాలను నెలకొల్పుటకు కృషి చేశాం అని, వారికి విద్యాబుద్ధులు, శుచి శుభ్రత ను,క్రమశిక్షణను నేర్పడం జరుగుతుందని తెలిపారు. ఈ విద్య సంవత్సరం మే నెల 28 వరకు పిల్లలకు విద్యా బోధన చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎంఈఓ కృష్ణ హరి,జడ్పీ ఎస్ఎస్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు మధు మాలతి తో పాటు సిఆర్పి లు లావణ్య, చంద్రయ్య, ఉపేందర్ గౌడ్ , ఇటిక బట్టి యజమాన్యం రాజశేఖర్ ,బాబు ,విద్యా వాలంటరీ లక్ష్మి ,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# హాలో మాదిగ - చలో హైదరాబాద్

**లక్ష దప్పులు వెయ్యి గొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం**





**షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి జనవరి 22:** రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీల వర్గీకరణ అమలు చేయాలని మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు లక్ష దప్పులు వెయ్యి గొంతుల కళా ప్రదర్శన కార్యక్రమంలో ప్రతి మాదిగ బిడ్డ చంకన దప్పు వేసుకొని ఫిబ్రవరి 7 న హైదరాబాద్ తరలి రావాలని మేడిపల్లి మండల కేంద్రంలో మాదిగ కుల సంఘాల నాయకులు మేడిపల్లి మండలం తెలంగాణ అంబేద్కర్ అధ్యక్షులు బంగారు దీపక్ పిలుపునిచ్చారు . డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా మరియు అంటరానితనం తో బాధపడుతున్న కులాలను షెడ్యూల్డ్ కులాలు గా రాజ్యాంగంలో పొందుపరిచి షెడ్యూల్డ్ కులాల్లో ఉన్న 59 కులాలు అభివృద్ధి చెందాలని విద్యా, ఉపాధి మరియు రాజకీయ రంగాలలో రిజర్వేషన్లను కల్పించడం జరిగింది. అలాంటి రిజర్వేషన్ ఫలాలు షెడ్యూల్డ్ కులాల లోని ఒక కులానికి పరిమితమవుతున్న నేపథ్యంలో రిజర్వేషన్ ఫలాలు షెడ్యూల్డ్ కులాల లోని అన్ని కులాలకు జనాభా ప్రాతిపదికన అందాలనే సామాజిక న్యాయం కొరకు ఎస్సీ వర్గీకరణ చేయాలని గత 30 సంవత్సరాలుగా మందకృష్ణ మాదిగ నిరంతర పోరాటం చేయడం జరిగింది. నిరంతర పోరాట ఫలితంగా ఎస్సీ వర్గీకరణ అనేది సామాజిక న్యాయం అని చెప్పి సుప్రీం కోర్టు రాష్ట్రాలు వర్గీకరణను అమలు చేసుకోవచ్చని తీర్పు ఇవ్వడం జరిగింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మందకృష్ణ మాదిగ ఫిబ్రవరి 7 న లక్ష దప్పులు వెయ్యి గొంతుల కళా ప్రదర్శన కార్యక్రమానికి పిలుపునిచ్చిన సందర్భంగా ప్రతి మాదిగ బిడ్డ చంకన దప్పు వేసుకొని హైదరాబాదు తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు . ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షుడు దప్పు ప్రేమ్ సాగర్ ప్రధాన కార్యదర్శి మకిలి సురేష్ ఎర్ర జగన్ ప్రణయ్ నరేష్ అనిల్ నాగేందర్ సుధీర్ సాయి నితిన్ అజయ్ ప్రదీప్. నిఖిల్ రాకేష్ నితిన్ శశి చైతన్య బడుగు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

## బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యం డాక్టర్ గంగ సాగర్ కు ఘనంగా సన్మానం

**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి క్రైమ్ ప్రతినిధి జనవరి:22:** మెట్ పల్లి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యం లో బుధవారం ఐఎంఏ ఇండియన్ మెడికల్ కౌన్సిల్ అసోసియేషన్ రెండో సారి అధ్యక్షుడిగా డాక్టర్ గంగ సాగర్ ఎన్నికైన సందర్భంగా మర్యాదపూర్వకంగా బీసీ సంక్షేమ కార్యాలయంలో ఘనంగా సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మెన శంకర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నల్ల వెంకటేశ్వర్లు నర్సింగ్ రావు, జాప నారాయణ, సదానందం ప్రతాప్, జావీద్ ,గట్టయ్య, సత్యనారాయణ రాజు, చిన్నయ్య, బండి నాగరాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# వార్డు సభ బ్యానర్లు చింపిన టిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్

**షణ్ముఖ వెలుగు జమ్మికుంట ప్రతినిధి జనవరి 22 :** ప్రజా పాలన లో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో బుధవారం గ్రామాల్లో గ్రామ సభలు పట్టణాల్లో వార్డు సభలకు సంబంధించిన అధికారులు నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన లో భాగంగా ప్రజల వద్ద నుంచి అభివృద్ధి కార్యక్రమాలకు లబ్ధిదారుల ఎంపిక కొరకు వారి నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు అందులో భాగంగా ఇల్లు లేని వాళ్ళు ఇల్లు కోసం, రేషన్ కార్డు లేని వారు రేషన్ కార్డు కోసం ,వివిధ పథకాల గురించి దరఖాస్తు స్వీకరిస్తున్నారు బుధవారం రోజున గ్రామ సభల్లో వార్డు సభల్లో రేషన్ కార్డు లబ్ధిదారుల లిస్టు మరియు ఇందిరమ్మ ఇండ్ల లిస్టు ప్రకటించారు జమ్మికుంట పురపాలక సంఘం పరిధిలో 14 వ వార్డులో గ్రామ సభ నిర్వహించిన కార్యక్రమంలో 14 వార్డు కౌన్సిలర్ భోగం సుగుణ కుమారుడు టిఆర్ఎస్ కార్యకర్త భోగం వెంకటేష్ అకారణంగా, అవివేకం గా సభ జరిగే బ్యానర్లు ను చింపేసి మురుగు కాల్వల వేసి తొక్కుతూ బూతు మాటలు మాట్లాడడం అది టిఆర్ఎస్ పార్టీకే చెందిందని, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ బి అధ్యక్షులు మొలుగూరి సదయ్య ఖండించారు. గత పది సంవత్సరాలు టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి ఒక డబుల్ బెడ్ రూం గాని, ఒక్క రేషన్ కార్డు గాని ఇవ్వలేదని ఏం ముఖం పెట్టుకొని టిఆర్ఎస్ పార్టీ నాయకులు వార్డు సభ బ్యానర్లు చింపి బూతులు మాట్లాడుతున్నారని విమర్శించారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే ముందు ఏదైతే ఆరు గ్యారెంటీ లు ఇచ్చిందో ఆ గ్యారెంటీ లను అమలు పరిచే బాధ్యత కూడా కాంగ్రెస్ పార్టీదే అని ఈ సందర్భంగా తెలిపారు. ప్రజలు ఇందిరమ్మ గృహాల లబ్ధిదారుల లిస్టులో పేర్లు రాకుండా మరియు కొత్త రేషన్ కార్డు లిస్టులో పేరు రాకున్నా ఎవరు అయోమయానికి గురి కావాల్సిన అవసరం లేదని ఇందిరమ్మ ఇండ్లు,కొత్త రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియ కాబట్టి రాని వారు మళ్లీ అప్లై చేసుకోవాలని ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఒక ప్రకటనలో తెలియజేశారు.



# అర్హులైన చివరి లబ్ధిదారుని వరకు సంక్షేమ పథకాల అమలు











:రాష్ట్ర నీటిపారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

త్వరలో రేషన్ కార్డుల ద్వారా ప్రతి లబ్ధిదారుడికి 6 కిలోల సన్నబియ్యం సరఫరా

పథకాల అమలు పట్ల ప్రజలు ఆందోళన పడాల్సిన అవసరం లేదు

పథకాలకు అర్హుల ఎంపిక నిరంతర ప్రక్రియ ప్రజలు ఆందోళన చెందవద్దు

దరఖాస్తులు సమర్పణ కు చివరి తేదీ ఏమీ లేదు,అపోహలు, తప్పుడు వార్తలు నమ్మవద్దు

గ్రామ సభలలో పెట్టే ప్రాథమిక జాబితా మంజూరు పత్రం కాదు, కేవలం దరఖాస్తుల స్వీకరణ జాబితా మాత్రమే

రుద్రంగి మండల కేంద్రంలో నిర్వహించిన గ్రామ సభలో పాల్గొన్న మంత్రి ఉత్తమ్

షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు జనవరి 22

రాష్ట్రంలోని చివరి లబ్ధిదారుడి వరకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని రాష్ట్ర నీటిపారుదల ,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. బుధవారం రాష్ట్ర నీటి పారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ లతో కలిసి రుద్రంగి మండల కేంద్రంలో నిర్వహించిన గ్రామ సభ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ మహిళలకు, రైతులకు, రైతు కూలీలకు, నిరుద్యోగులకు , పేదలకు ఈ స్థాయిలో ఏ ప్రభుత్వం స్వతంత్ర భారతదేశంలో మేలు చేయలేదని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి సుమారు 90 లక్షల తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయని, గత 10 సంవత్సరాల కాలంలో ఎప్పుడు ఈ స్థాయిలో రేషన్ కార్డులు ఇవ్వలేదని, కేవలం 40 వేల కార్డులు మాత్రం అందించారని అన్నారు. జనవరి 26 నాడు ప్రారంభించి రాష్ట్రంలో అర్హత ఉన్న చివరి వ్యక్తి వరకు రేషన్ కార్డు వచ్చే వరకు ప్రక్రియ కొనసాగుతుందని, రాజకీయాలకు అతీతంగా రేషన్ కార్డులు జారీ చేస్తున్నామని, ప్రజా పాలన కేంద్రాల్లో దరఖాస్తు చేసినా, మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసినా, గ్రామ సభలలో దరఖాస్తు ఇచ్చినా విచారించి అర్హత మేరకు కార్డులు మంజూరు చేస్తామని అన్నారు. గ్రామ సభలో ప్రకటించే ప్రాథమిక జాబితాలో పేరు లేని పక్షంలో దరఖాస్తు సమర్పిస్తే అర్హతను పరిశీలించి రేషన్ కార్డు మంజూరు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ప్రజలు మండల కేంద్రాలు మున్సిపాలిటీల్లో ఉన్న ప్రజా పాలన కేంద్రాల్లో కూడా దరఖాస్తులు సమర్పించవచ్చని మంత్రి పేర్కొన్నారు. రేషన్ కార్డుల ద్వారా ప్రజలకు ప్రస్తుతం దొడ్డు బియ్యం సరఫరా అవుతున్నాయని, వీటిని చాలా మంది తినడం లేదని, నూతన రేషన్ కార్డుల జారీ తరువాత ప్రతి ఒక్కరికి 6 కీలోల నాణ్యమైన సన్న బియ్యాన్ని రేషన్ కార్డుల ద్వారా సరఫరా చేస్తామని అన్నారు. ఉమ్మడి రాష్ట్రం ఉన్న సమయంలో సాచురేషన్ పద్ధతిలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించామని, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత మరోసారి ఇందిరమ్మ ఇండ్లు పథకం ప్రారంభిస్తున్నామని, స్థానిక ఎమ్మెల్యే సొంత ఊరు కాబట్టి ఇక్కడ 100 శాతం అర్హులకు మొదటి దఫా లోనే ఇండ్లు మంజూరు అవుతాయని అన్నారు. ప్రస్తుతం సొంత జాగా ఉండి ఇండ్లు లేని వారికి 5 లక్షల రూపాయలు అందిస్తున్నామని ఎస్సీ ఎస్టీ లబ్ధిదారులకు ఇంటి నిర్మాణానికి 6 లక్షల రూపాయల సహాయం అందజేయ బోతున్నామని అన్నారు. రైతు భరోసా కింద రైతులకు అందే సహాయం 20 శాతం పెంచి ఎకరానికి 12 వేల రూపాయలు అందజేస్తామని, వ్యవసాయ యోగ్యమైన భూమికి పంట వేసినా వేయకున్నా రైతు భరోసా అందుతుందని అన్నారు. భూమి లేని కూలీలకు స్వతంత్ర భారతదేశంలో ఎక్కడ లేని విధంగా రైతు కూలీల కుటుంబాలకు 12 వేల రూపాయలు ఇస్తున్నామని తెలిపారు. ఈ నాలుగు పథకాలను గ్రామ సభలు నిర్వహించే ప్రజల సమక్షంలోనే లబ్ధిదారులను ఎంపిక చేసి జనవరి 26 నుంచి అమలు చేస్తామని, అర్హులైన చివరి వ్యక్తి వరకు లబ్ధి జరుగుతుందని అన్నారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందని, గ్రామ సభలలో ప్రతిపక్ష పార్టీ నాయకులు అవసరమైన సలహాలు సూచనలు అందించాలని కోరారు. జనవరి 26 నుంచి ప్రారంభించి అర్హత ప్రకారం రేషన్ కార్డులను అందరికీ జారీ చేస్తామని అన్నారు.

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, రుద్రంగి గ్రామ ప్రజలు తమ బిడ్డను ఎమ్మెల్యేగా గెలిపించాలని చేసిన కృషి ఫలితంగా తాను నేడు ఎమ్మెల్యే అయ్యానని అన్నారు. 43 వేల 100 ఎకరాలకు సాగు నీరు అందించే సూరమ్మ ప్రాజెక్టు ను మొదటి ప్రాధాన్యత లో పెట్టామని, ఈ పనులను త్వరలో ప్రారంభం అయ్యేలా చూడాలని ఆయన మంత్రికి విజ్ఞప్తి చేశారు. రుద్రంగి మండలం మానాల లో పాత చెరువు కొత్త చెరువుకు లిఫ్ట్ అందించే త్రాగు, సాగు నీటికి ఇబ్బందులు ఉండవని , మంజూరు చేయాలని మంత్రికి వినతిపత్రం అందించారు. ప్యాకేజీ 9 లో మల్క పేట్ రిజర్వాయర్ లో టీఎంసి నీళ్లు నింపామని, 25 కోట్లు విడుదల చేస్తే అప్పర్ మానేరు కు నీళ్లు తీసుకుని వెళ్ళవచ్చని , ఈ నిధులను ప్రాధాన్యత క్రమంలో విడుదల చేయాలని ప్రభుత్వ విప్ కోరారు. వేములవాడ, తిప్పా పూర్, కథలా పూర్ బస్టాండ్ ఆధునికీకరణ కు నిధులు మంజూరు చేయాలని రవాణా శాఖ మంత్రిని కోరారు.

జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం రుద్రంగి మండల కేంద్రంలో ప్రాథమికంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద 103 , రైతు భరోసా క్రింద 1927 , నూతన రేషన్ కార్డుల కోసం 802, ఇందిరమ్మ ఇండ్ల కోసం 1375 మంది లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. గతంలో సాంకేతిక కారణాల వల్ల వివరాలు, దరఖాస్తులు సమర్పించని ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి అర్హత మేరకు పథకాలు అమలుకు చర్యలు చేపట్టామని అన్నారు.

అనంతరం మంత్రులు కలికోట – సూరమ్మ ప్రాజెక్ట్ పనులను పరిశీలించారు. పనులు వేగంగా పూర్తి చేసి, ప్రాజెక్ట్ పరిధిలోని భూములకు సాగునీటిని ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. మిగిలిన ఇతర పనులకు అన్ని నిధులను త్వరలోనే మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

# ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు - సిపిఐ

**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు జనవరి 22:** కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ లో పూర్తిగా అక్రమాలు, అవకతవకలు జరిగాయని సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజులు ఒక ప్రకటనలో తీవ్రంగా ఆరోపించారు.

కరీంనగర్ నగరంలో ఇండ్ల కోసం సర్వే చేసినటువంటి అధికారులు పూర్తిగా అర్హులను కాకుండా వారికి ఇష్టం వచ్చిన వారిని ఎంపిక చేయడం ఏంటని ప్రశ్నించారు.

బహుళ అంతస్తులు ఉన్న వారిని కూడా ఈ లబ్ధిదారుల లిస్టులో పెట్టడం విడ్డూరంగా ఉందన్నారు.. తూతూ మంత్రంగా ఏదో ఎంక్వయిరీ చేసినామంటే చేసినామనే విధంగా అధికారులు వ్యవహరించార ని ఇందులో పేదవారు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా పాలన కార్యక్రమం జరిగే ప్రాంతాల్లో మున్సిపల్ అధికారులు అర్హుల లిస్టు అని గోడలకు అతి కేసి చేతులు దులుపుకున్నారని మళ్లీ రీ సర్వే చేస్తే 20% మంది కూడా అర్హులు ఉండరని ఇది ప్రభుత్వాన్ని ప్రజలను అధికారులు తప్పుదోవ పట్టించడమేనని వారు విమర్శించారు. ఒక్కో డివిజన్ లో 100 నుండి 500 వరకు అర్హుల లిస్టును చూస్తే అధికారుల పనితనం మనకు కనబడుతుందని అన్నారు. కరీంనగర్ నగరంలో జరిగిన ఇందిరమ్మ ఇండ్ల సర్వే పూర్తిగా అసంబద్ధంగా ఉందని సరైన జవాబుదారితనం అధికారుల వద్ద లేదని సర్వేలో జరిగిన అక్రమాలపై విచారణ జరపాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ యొక్క లబ్ధిదారుల ఎంపిక ఏ విధంగా చేశారో అధికారులు చెప్పాలని వారు కోరారు.

ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో ఆర్థికంగా బహుళ అంతస్తులు ఉన్న వారిని గతంలో ఇందిరమ్మ ఇండ్లు పొందిన వారిని ఇందులో చేర్చడం చూస్తుంటే అక్రమాలు జరిగాయనేది స్పష్టంగా కనబడుతుంది అన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి ఈ అక్రమాలపై వెంటనే విచారణ జరిపించాలని




లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో లబ్ధిదారుల తో పేదలతో ఆందోళన చేస్తామని కసిరెడ్డి సురేందర్ రెడ్డి ,పైడిపల్లి రాజు లు హెచ్చరించారు

## ఆటలతోనే శారీరక దారుఢ్యం

డోర్నకల్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు నూకల అభినవ్ రెడ్డి

స్వర్గీయ నూకల నరేష్ రెడ్డి స్మారక క్రీడోత్సవాల ప్రారంభం





**షణ్ముఖ వెలుగు డోర్నకల్ ప్రతినిధి జనవరి 22:** క్రీడలతో శారీరక దారుఢ్యం ఏర్పడుతుందని డోర్నకల్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ యువ నేత నూకల అభినవ్ రెడ్డి అన్నారు, మరిపెడ జిల్లా పరిషత్ పాఠశాలలో స్వర్గీయ నూకల నరేష్ రెడ్డి స్మారక క్రీడోత్సవాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటలతో పిల్లలలో శారీరక మానసిక వికాసం తో పాటు క్రమశిక్షణ కూడా అలవడుతుందని అన్నారు, చదువుతో పాటు ఆటల ద్వారా కూడ ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అన్నారు, స్వర్గీయ నరేష్ రెడ్డి స్నేహ యూత్ అనే స్వచ్ఛంద సేవా సంస్థ స్థాపించి యువతకు అన్ని రంగాల్లో వెన్ను దన్నుగా నిలిచారు, ఆయన నేతృత్వంలో మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా ఎందరో యువకులు రాజకీయ, ఉద్యోగ, వ్యాపార రంగాల్లో ఉన్నత స్థాయిల్లో స్థిరపడ్డారని ఆయన ఆశయ సాధన కొనసాగింపు లో భాగంగానే ఈ క్రీడోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు, ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మాజీ సర్పంచ్ పాంగోత్ రాం లాల్ మాజీ ఎంపిటిసి అంబరీష,గుండగాని పెద్ద వెంకన్న కాంగ్రెస్ నాయకులు వీసారపు శ్రీ పాల్ రెడ్డి, కొంపల్లి సురేందర్ రెడ్డి, గుండ గాని వెంకన్న, ప్రజాపతి అల్వాల ఉపేందర్,గంధసిరి బిక్షపతి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ అధ్యక్షులు గా రహమాన్ నామినేషన్

– ప్రవేట్ టీచర్స్,లెక్చరర్స్ సమస్యల కోసం పోరాడుతా



**షణ్ముఖ వెలుగు జమ్మికుంట ప్రతినిధి జనవరి 22:** తెలంగాణ ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ అసోసియేషన్ టీ పి టీ ఎల్ ఏ జమ్మికుంట మండల అధ్యక్షులుగా స్రవంతి జూనియర్ కళాశాలలో లెక్చరర్ గా పనిచేస్తున్న మహమ్మద్ రహమాన్ బుధవారం ఎలక్షన్ కమిటి గా వ్యవహరిస్తున్న డాక్టర్ పుల్లూరి సంపత్ రావు కు తమ అనుచరులతో నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా జమ్మికుంట మండల ప్రెసిడెంట్ గా పోటీకి నిలుస్తున్న రహమాన్ మాట్లాడుతూ ప్రైవేటు ఉపాధ్యాయులు, లెక్చరర్స్ తమ సమస్యల కోసం పోరాడుతానని, అందరికీ హెల్త్ కార్డులు, పిఎఫ్ లు కట్టించడం కోసం యాజమాన్యాలతో పోరాటం చేస్తానని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రైవేటు పాఠశాలలు కళాశాలలో పనిచేస్తున్న వారికి సెలవు దినాలు వర్తించేలా కృషి చేస్తానని విద్యావంతులైన ఉపాధ్యాయులు మా విన్నపాన్ని మన్నించి ఈనెల 26 న జరిగే ఎన్నికల్లో నాకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ విద్యావేత్త మహమ్మద్ అంకూస్, ఉపాధ్యాయులు చుక్క భాస్కర్, కొండ విజయ్, అంజిబాబు, శ్రీనివాస్, కిషన్,రాజేందర్, తబస్సుమ్, స్వప్న, మమత, అలేఖ్య తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న రాగం నాగేందర్ యాదవ్



**షణ్ముఖ వెలుగు శేరిలింగంపల్లి ప్రతినిధి,జనవరి 22:** తిరుమల వేంకటేశ్వర స్వామి వారిని తన కుమారులు రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్, రాగం అభిషేక్ యాదవ్ లతో కలిసి స్వామివారిని దర్శించుకుని ఆశీర్వాదాలు అందుకున్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, అర్చకులు కార్పొరేటర్ ను ఆలయ ప్రాంగణంలో శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రజలు కలకాలం సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండేలా దీవెనలు అందించాలని, అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఏడుకొండల వెంకటేశ్వరుడిని వేడుకున్నట్లు తెలిపారు.

## కోరుట్ల 6వ వార్డులో ప్రజా పాలన వార్డు సభ కార్యక్రమం





**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి జనవరి 22:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో బుధవారం 6 వ వార్డు ఏకిన్ పూర్ లోని గ్రామ పంచాయితీ ఆవరణలో వార్డు సభ నిర్వహించారు. దీనిలో భాగంగా నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ళు, రైతు భరోసా వంటి సంక్షేమ పథకాల కోసం అర్హులైన వారి నుండి దరఖాస్తులను తీసుకున్నారు . ఈ కార్యక్రమంలో డిటిఓ, మున్సిపల్ డివై ఈఈ సురేష్, మున్సిపల్ వార్డు ఇంచార్జి మహేష్, వార్డు కౌన్సిలర్ బద్ది సుజాత మురళి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కాశి రెడ్డి వెంకట్ రెడ్డి, మ్యాదరి లక్ష్మన్, బన్న రాజేష్, జాగీలం భాస్కర్, మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ కల్లెం శంకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ నూతుల శంకర్ రెడ్డి, మ్యాదరి రాజేశం, ఇల్లెందుల శ్రీధర్, మ్యాదరి గణేష్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 21 నుంచి కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తు చేసుకోవాలి

కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెంట ప్రణయ్ తేజ



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి క్రైమ్ ప్రతినిధి జనవరి 22:** రాక్షస పాలన అంతమై ప్రజా పాలన నడిపిస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకునేందుకు మరో అవకాశం ఇవ్వాలని నిర్ణయించింది రాష్ట్ర ప్రభుత్వం. జనవరి 21 నుంచి జరిగే మున్సిపాలిటీ వార్డులలో, గ్రామ సభల్లో వీటి కోసం అప్లికేషన్లు స్వీకరించాలని కలెక్టర్ లను సీఎస్ శాంతి కుమారి ఆదేశించారు దీనికి సంబంధించి గైడ్స్ లైన్స్ తో సర్క్యులర్ పంపించారు గ్రామ సభల్లో కొత్త రేషన్ కార్డులతో పాటు ఇప్పటికే ఉన్న కార్డు ల్లో పేర్లు చేర్చడానికి దరఖాస్తులు స్వీకరించాలని ఒకే కుటుంబం నుంచి వేరు పడ్తున్న కుటుంబాలకు కొత్త కార్డులు ఇచ్చేందుకు అప్లికేషన్లు తీసుకోవాలని కుటుంబ పెద్ద తో పాటు ఇతర కుటుంబ సభ్యుల వివరాలు, వారి ఆధార్ కార్డులు, కులం, మొబైల్ నంబర్, చిరునామా వంటి వివరాలను తీసుకోవాలని గైడ్ లైన్స్ లో స్పష్టం చేశారు. కావున కోరుట్ల నియోజకవర్గ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అర్హులైన పేద ప్రజలందరికీ ఖచ్చితంగా రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు కచ్చితంగా వస్తాయని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు . ఈ కార్యక్రమం లో నియోజకవర్గం మైనార్టీ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఎండి సల్మాన్ ఇబ్రహీంపట్నం మండల ఉపాధ్యక్షులు అబ్బ రాహుల్ యూత్ కాంగ్రెస్ నాయకులు పిప్పర రాజేష్ ఎండి అదిల్ తదితరులు పాల్గొన్నారు

## మేడిపల్లి మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ డైరీని ఆవిష్కరించిన మంత్రి సీతక్క

- జర్నలిస్టుల ఆరోగ్య భద్రత కోసం కృషి చేస్తాం





**షణ్ముఖ వెలుగు సిటీ ప్రతినిధి జనవరి 22:** తెలంగాణ రాష్ట్రము లోని జర్నలిస్టుల ఆరోగ్య భద్రత కోసం కృషి చేస్తామని రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. బుధవారం నాడు బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని దేవి కన్వెన్షన్ హాల్ లో జరిగిన మేడిపల్లి మండల ప్రెస్ క్లబ్ డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అమే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రములో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఇండ్లకు ప్రజాపాలన వచ్చాకా అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. సమాజంలో నాలుగో స్థంభమైన మీడియాకు మా ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. జర్నలిస్టుల ఆరోగ్య భద్రత గురించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశానికి ప్రెస్ అధ్యక్షుడు కల్యారి ఎల్లయ్య అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తోటకూర వజ్రెష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలి పెద్ది సుధీర్ రెడ్డి, టీయూడబ్ల్యూజే ఐజేయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గడ్డమిది బాల్ రాజు గౌడ్, డీ.వెంకట్ రాం రెడ్డి బోడుప్పల్, పీర్జాదిగూడ కార్పొరేషన్ మేయర్లు తోటకూర అజయ్ యాదవ్, అమర్ సింగ్,జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మలి పెద్ది శరత్ చంద్ర రెడ్డి,డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్,ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి చిర్ర శ్రీధర్ రెడ్డి, సీనియర్ పాత్రికేయులు సూర్యనారాయణ రెడ్డి, కోశాధికారి రాము యాదవ్, ఉపాధ్యక్షులు విష్ణు గౌడ్, రేగు శ్రీనివాస్, కో ఆర్డినేటర్ అంజన్ కుమార్, సంయుక్త కార్యదర్శులు సుందర్, శ్రీనివాస్ రెడ్డి, రమేష్, సలహాదారులు సాగర్ రెడ్డి, కుమారస్వామి, క్లబ్ కార్యవర్గ సభ్యులు, బీతోజు భాస్కర్ చారి, చిన్నం మధు, చిన్నం గణేష్,బూస గణేష్, మచ్చ గిరి, దయాకర్ రెడ్డి, నాగిరెడ్డి, క్లబ్ సభ్యులు మరాఠీ మల్లేష్, సురేందర్ రెడ్డి,సందీప్ రెడ్డి, కర్ణాకర్ రెడ్డి,తిరుపతి రెడ్డి, సిద్దు,నరేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నల్గొండ బీఆర్ఎస్ రైతు మహాధర్నాకు హైకోర్టు అనుమతి

నల్గొండ బీఆర్ఎస్ రైతు మహా ధర్నాకు తెలంగాణ హైకోర్టు అనుమతి ఇచ్చింది. తమ మహా ధర్నాకు పోలీసులు అనుమతి నిరాకరించడంతో బీఆర్ఎస్ హైకోర్టును ఆశ్రయించింది. ఈ నెల 28న నల్గొండ క్లాక్ టవర్ సెంటర్‌లో రైతు మహాధర్నా నిర్వహించాలని బీఆర్ఎస్ నిర్ణయించింది. అయితే పోలీసులు అనుమతులు ఇవ్వలేదు. దీంతో బీఆర్ఎస్ నేతలు మహాధర్నాకు అనుమతులు ఇచ్చేలా ఆదేశాలు జారీ చేయాలని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. విచారణ చేపట్టిన న్యాయస్థానం జనవరి 28న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు మహాధర్నా కార్యక్రమానికి అనుమతులు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

# అర్హులందరికి సంక్షేమ ఫలాలను అందించడమే ప్రభుత్వ లక్ష్యం





అర్హులైన లబ్ధిదారులందరికి అందజేస్తాం కౌన్సిలర్ తోట రాజేంద్ర ప్రసాద్

**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ టౌన్ ప్రతినిధి జనవరి 22:** స్థానిక హుజురాబాద్ పట్టణంలోని 30 వార్డు విద్యానగర్ లో మాతృశ్రీ డిగ్రీ కాలేజ్ ముందు బుధవారం గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక శ్రీనివాస్, కమిషనర్ సమ్మయ్య హాజరైనారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ గందె రాధిక మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులందరికి ప్రభుత్వ పథకాలు అందించాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహిస్తుందని అన్నారు. ఈ గ్రామ సభలు ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసి ప్రభుత్వ పథకాలైన నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు అర్హులకు అందజేస్తామని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ సల్వాది సమ్మయ్య మాట్లాడుతూ.... ప్రజా పాలన నిరంతర ప్రక్రియ అని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు రానివారు నిరాశ పడకుండా, మళ్లీ ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్నచో సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు ఎంపిక చేసి అందజేయడం జరుగుతుందని తెలిపారు. వార్డు కౌన్సిలర్ తోట రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ.... రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు రానివారు అసంతృప్తి చెందవలసిన పనిలేదని, గ్రామ సభ, ప్రజా పాలన నిరంతరం కొనసాగుతుందని, రాని వారికి మళ్ళీ దరఖాస్తులు ఈ రోజున తీసుకున్నామని, దరఖాస్తులను పరిశీలించి లబ్ధిదారులను ఎంపిక చేసి వారికి నూతన రేషన్ కార్డులు, అలాగే ఇందిరమ్మ ఇల్లు, ఇంటి ఖాళీ స్థలం లేనివారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ గ్రామ సభలో ఇందిరమ్మ ఇళ్లకు 25, నూతన రేషన్ కార్డుల కోసం 35, రేషన్ కార్డుల్లో నూతన పేర్లు నమోదు చేయడానికి 19, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 02, మొత్తం దరఖాస్తులు 81 వచ్చాయి. వీటిని పరిశీలించి లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని కౌన్సిలర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, 30 వ వార్డు ఆఫీసర్ రావుల రమేష్, 9వ వార్డు ఆఫీసర్ సరిత, 3వ వార్డు ఆఫీసర్ రవీందర్, జూనియర్ అసిస్టెంట్ రాజేష్, వార్డు జవాన్ ప్రతాప రాజు, రెవిన్యూ అధికారి, హుజురాబాద్ మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రేణికుంట్ల .సందీప్, హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చిట్యాల రేవంత్ ,30 వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసరి మధుకర్ రావు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకుడు దిల్ శ్రీనివాస్, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఇష్టానుసారంగా ఫర్టిలైజర్ దుకాణాలు

- అధిక ధరలకు ఎరువుల విక్రయాలు
- ఫర్టిలైజర్ షాపు యజమానులు నిబంధనలను అతి క్రమిస్తున్నారు
- ఫర్టిలైజర్ షాపు యజమానులు ఉద్దేశపూర్వకంగా కృత్రిమ కొరత సృష్టిస్తున్నారు
- వ్యాపారులు తమ లాభాలు కలిపి మరింత అధిక ధరకు రైతులకు అమ్ముతున్నారు
- మండల ప్రజలు ఆరోపణలు






**షణ్ముఖ వెలుగు,వనపర్తి జిల్లా ప్రతినిధి, జనవరి 22:** ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే రైతులకు ఎరువులు విక్రయించాల్సి ఉండగా ఫర్టిలైజర్ షాపు యజమానులు నిబంధనలను తుంగలో తొక్కి అధిక ధరలకు విక్రయిస్తుండడంతో వనపర్తి జిల్లా మదనా పురం మండలం రైతులు లబో దిబోమంటున్నారు. విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను ఫర్టిలైజర్ షాపు యజమానులు తమకు ఇష్టమొచ్చిన ధరలకు అమ్ముతూ రైతుల నడ్డి విరుస్తున్నారు. ఎరువులను కొనుగోలు చేసే సమయంలో యూరియాను అధిక ధరలకు విక్రయించడమే కాకుండా ఇతరత్రా మందులను కొనాల్సిందేనని కొర్రీలు పెడుతూ రైతులను నిలువునా దోచుకుంటున్నారు. మండలంలో గత కొన్ని రోజుల నుంచి ప్రస్తుతం యాసంగి రబీ పంటల సీజన్ జోరందుకున్నాయి.ఇదే అదునుగా భావించిన మదనా పురం ఫర్టిలైజర్ దుకాణాల యజమానులు రైతుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని అధిక ధరలకు ఎరువులను విక్రయిస్తున్నారని మండలం ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు. ఒక సంచి యూరియా బస్తా పైన రూ.100 నుండి రూ.90 రూపాయల వరకు రైతుల వద్ద నుంచి అధికంగా వసూలు చేస్తున్నారు.పలు షాపులు ఒక యూరియా బస్తా రూ. 267 రూపాయలు అమ్మాల్సి ఉండగా ఫర్టిలైజర్ యజమానులు మాత్రం రూ.330 నుండి రూ. 350 రూపాయల వరకు రైతుల నుండి వసూలు చేస్తు నిలువు దోపిడీ చేస్తున్నారని రైతులు వాపోతున్నారు.

## అర్హత ఉన్న చివరి వ్యక్తి వరకూ ప్రభుత్వ పథకాలు

-మొదటిపేజీ తరువాయి

ముందుకు వేసిందని అన్నారు. ఎంతమందికి అర్హత ఉంటే అంతమందికీ రేషన్ కార్డులు అందిస్తామని తెలిపారు. పెళ్లయిన వారికి విడిగా కొత్త రేషన్ కార్డులు, కుటుంబ సభ్యుల మార్పు చేర్పులు అన్ని పూర్తి చేస్తామని అన్నారు. గతంలో మీసేవ, ప్రజావాణి, సర్వేలలో సమర్పించిన దరఖాస్తులన్నీ పరిశీలిస్తామని, అర్హత ఉన్న వారందరికీ కార్డు ఇస్తామని అన్నారు. గ్రామ సభల్లో ప్రకటించిన జాబితాలో పేర్లు లేకున్నా అదే సభలో దరఖాస్తు సమర్పించాలని తెలిపారు. 2014లో 90 లక్షల రేషన్ కార్డులు ఉంటే గత పది సంవత్సరాలలో కేవలం 40,000 మందికి మాత్రమే రేషన్ కార్డు ఇచ్చారని తెలిపారు. ప్రస్తుతం ఈ ప్రభుత్వం 40 లక్షల కొత్త రేషన్ కార్డులు ఇస్తుందని అన్నారు. అందరికీ రేషన్ కార్డు అందిన తర్వాత ప్రతి వ్యక్తికి ఆరు కిలోల సన్న బియ్యం పంపిణీ చేస్తామన్నారు. అర్హత ఉన్న వాళ్లందరికీ ఇల్లు కట్టించే ప్రక్రియ చేపట్టామని, ఇండ్ల మంజూరు జాబితాలో పేరు లేకుంటే దరఖాస్తు సమర్పించాలని తెలిపారు. స్వంతస్థలం ఉన్నవారు ఇల్లు కట్టు కునేందుకు ఐదు లక్షల రూపాయలు ఇస్తున్నామని, ఎస్సీ ఎస్టీలకు మరో లక్ష ఆదనంగా ఇస్తామని తెలిపారు. సాగు చేసేందుకు యోగ్యంగా ఉన్న ప్రతి ఎకరానికి సంవత్సరానికి 12000 రైతు భరోసా ఇవ్వబోతున్నామని తెలిపారు.

## పీర్జాధిగూడ డంపింగ్ యార్డ్ లో సెంట్రల్ రీసైక్లింగ్ పార్క్ ను ప్రారంభించిన మంత్రి సీతక్క





**షణ్ముఖ వెలుగు,సిటీ ప్రతినిధి జనవరి 22:** చెత్తను నిర్మూలించడం లో భాగంగా చెత్తను సేకరించి, సెగ్రిగేషన్ చేసి దుర్వాసనను అరికట్టి శుద్ధి చేసేందుకు పీర్జాది గూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి పర్వతాపూర్ డంపింగ్ యార్డ్ వద్ద సెంట్రల్ రీసైక్లింగ్ పార్క్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లో చేపట్టడం శుభ పరిమాణం అని, ఇదే విధంగా అన్ని మున్సిపాలిటీలు, కార్పొరేషన్ లలో చేపట్టే విధంగా తీర్మానాలు చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ద్వారా ఇలాంటి కార్యక్రమాలు చేసే విధంగా చొరవ తీసుకుంటానని మంత్రి సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క తో పాటు మాజీ మంత్రి ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి , మాజీ ఎమ్మెల్యే మలి పెద్ది సుదీర్ రెడ్డి, పీర్జాదిగూడ, బోడుప్పల్ కార్పొరేషన్ల మేయర్లు అమర్ సింగ్, తోటకూర అజయ్ యాదవ్, టిపీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్, పీర్జాదిగూడ మున్సిపల్ కమిషనర్, కార్పొరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

## మెట్ పల్లి 19 వార్డు ప్రజా పాలన సభలో పాల్గొన్న జువ్వాడి నర్సింగ్ రావు



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి క్రైమ్ ప్రతినిధి జనవరి 22:** మెట్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని 9 వార్డులలో రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగ్ రావు లబ్ధిదారుల సభలో పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రతిష్టాత్మకంగా నూతన రేషన్ కార్డులు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇండ్లు కార్యక్రమం ప్రతి ఒక్కరికి అర్హులకు లబ్ధి చెందాలని ఉద్దేశంతో ప్రజల వద్ద సభ నిర్వహించడం జరుగుతుందని పట్టణ ప్రజలు కొత్త రేషన్ కార్డు ఇందిరమ్మ ఇల్లు కొరకు దరఖాస్తు చేసుకోనేందుకు అవకాశం కలదు కావున అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టీ మోహన్ వార్డుల కౌన్సిలర్స్ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్ గాజ రాజారెడ్డి సంతోష్ రెడ్డి రవి సాయి రెడ్డి మహేందర్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నతాధికారులు పాల్గొన్నారు .

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com